ANDHRA JYOTI VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★ Telephone 4343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.
ఒక మాసానికి	4-62	5-34
మూడు మాసాలకు	13-86	16-02
ఆరు మాసాలకు	27-72	32-04
సంవత్సరానికి	55-44	64-08

పబ్లికేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

121634

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారం తప్పక చదవండి
★
పేజీలు : 64 * వెల : 40 పైసలు

సంపుటి 11 :: సంచిక 286 | విజయవాడ, ఏప్రిల్ 20, 1971 మంగళవారం | 6 పేజీలు :: 15 పైసలు

బంగ్లాదేశ్‌లోని పెక్కు జిల్లాలలో విమోచన సేనల విజృంభణ

మెహర్‌పూర్ వద్ద శత్రు సైన్యంతో భీషణ సమరం

ఇప్పటికీ చౌదాంగ్, రాజ్‌షాహి పట్టణాలు స్వాతంత్ర్య యోధుల అధీనంలోనే ఉన్నవట

కృష్ణనగర్, ఏప్రిల్ 19— కుష్టియా జిల్లాలోని మొహర్‌పూర్ వద్ద నేటి తెల్లవారుఝాము నుంచి బంగ్లాదేశ్ విమోచన సేనలకు, పశ్చిమ పాకిస్తాన్ సైన్యానికి మధ్య భీషణ సమరం సాగుతున్నట్టు సరిహద్దుల ఆవలినుంచి అందిన సమాచారం తెలుపుతున్నది.

చౌదాంగ్ పట్టణం యిప్పటికి ముక్తి అరుకొట్టినట్టు తెలిసింది. ఇవి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కొన్నట్టు వార్తలు.

పాద్నారంగంలో ముస్లింలీగ్, ఇస్లామే ఉల్‌ఇస్లామ్‌లు ఎప్పుడు పాకిస్తాని సేనలతో చేతులు కలిపారని డాక్టర్ అషాబుర్‌హాక్ పి.టి.ఐ విలేకరికి ఫోన్ చెలిఫోన్‌లో తెలియజేశారు. శత్రుసేనలు హ్యాండి వంతెన మీదుగా కుష్టియా జిల్లాలోని భీర్‌మార్ ప్రాంతం వైపుగా పురోగమిస్తున్నాయట.

కుష్టియా జిల్లాలోని భీరోహ్‌పూర్, చౌదాంగ్ సబ్‌డివిజన్స్ కిందవున్న మొత్తం గ్రామీణ ప్రాంతాలన్నీ విమోచన దళాల అదుపులో వున్నట్టు తాజా వార్తలు తెలుపుతున్నాయి.

సిల్హెట్‌లో ఎక్కువ భాగం కైవసం

సాయితికార్ విమానాశ్రయంచుట్టూవున్న కొద్ది ప్రాంతం మినహా మిగతా సిల్హెట్ ప్రాంతంనుంచి పశ్చిమ పాకిస్తాని సేనలు వెళ్ళిపోయినట్టు షిల్లాంగ్‌కు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

అనేక జిల్లాలలో పోరాటం

ఐన్న పోరాటం కొంత మందకొడిగా సాగినా, నేడు అనేక జిల్లాలలో విమోచన దళాలు పెద్ద ఎత్తున రంగంలోకి దిగినట్టు కలకత్తాకు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

తూర్పు రంగపూర్ బ్రాహ్మణ్ బారియా, కాస్పాలపద్ద భారీ ఎత్తున పోరాటం ప్రారంభమైనదని, అటు అఖౌరావద్ద విమోచనసేనలు రెండవ రోజున కూడా ఎదురు దాడులు కొనసాగించినట్టు తెలుస్తున్నది.

నేడు బంగ్లాదేశ్‌లో ఎక్కువ ప్రాంతాలలో అశాంతి మేఘావృతమైవుంది. అందువల్ల శత్రుసేనల విమానదాడులు జరిగినట్టు వార్తలు లేవు.

తంగాయిల్‌లో గరిల్లా దళాలు చురుగా రంగంలోకి దిగినట్టు వార్తలు.

చిత్రహింసల పాలవుతున్న బంగ్లాదేశ్ ప్రజలు

దిన్‌హాట, ఏప్రిల్ 19— బంగాదేశ్‌లో పౌరులను హత్యచేయడానికి ముందు పాకిస్తాన్ సైనికులు వారిని చిత్రహింసలకు గురిచేస్తున్నారు.

రంగపూర్ డిస్ట్రిక్ట్ మిషన్‌లో పని చేస్తున్న బెంగాలీ క్రిస్టియన్ కిటిక్ హల్దార్‌ను రంగపూర్ చిత్ర హింసలకు గురి చేసిన తరువాత కాల్చివేశారు. అయనతో పాటు 12 మందిని కూడా హత్యచేశారు. ఆయన మృతదేహం నిండా గుండు సూదులు గ్రుచ్చి వున్నాయి.

శ్రీ హల్దార్ భార్య, ఆయిదుగురు కుమార్తెలు ఇండియాకు వచ్చారు.

ఆ హత్యాకాండనుంచి తప్పించుకొని వచ్చిన శరణార్థి ఈ విషయాన్ని వెల్లడించారు.

హుబ్లీ సమీపాన రైలు ప్రమాదం

ట్రాక్టర్‌తో మెయిల్ ఢీకొనగా ఇద్దరి దుర్మరణం

హుబ్లీ, ఏప్రిల్ 19— ఇక్కడికి సుమారు 70 కిలోమీటర్ల దూరంలో సవదన్ రైల్వేస్టేషన్ చెందిన సవసూరు, కర్జగి స్టేషన్‌ల మధ్య మనిషి కాపలాలేని లెవెల్ క్రాసింగ్ వద్ద నిన్న బెంగుళూరు వెళుతున్న మిరాజ్ మెయిల్ ఒక ట్రాక్టర్‌ఢీకొనగా, వస్తాంధేళ్ళ బాలుడు, ట్రాక్టర్ డ్రయివర్ వెంటనే మరణించినట్లు ఇక్కడ రైల్వే పోలీసు అధికారులు ప్రకటించారు.

ట్రాయిలర్‌లోవున్న పరిసరాలకు క్రిందకు దుమికి ప్రాణాలను కాపాడుకున్నారు. వారికి గాయాలు తగిలాయి.

సవదన్ రైల్వే ఈ ప్రమాదంలో మరణించినవారి బంధువులకు ఒక్కొక్కదానికి నాలుగు వందల రూపాయల గొప్పున సహాయంగా పంజూరు చేసింది.

శ్రీ సదుపు సంగీత సమాజానికి చెందిన ప్రొఫెసర్ పి. సాంబమూర్తికి ఏప్రిల్ 18 వ తేదీన మదురకళాప్రవీణ బిరుదాన్ని ప్రదానం చేసినట్టు మధురై వార్త.

రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల సమావేశానికి ఢిల్లీలో ప్రారంభోత్సవం చేస్తున్న ప్రధాని ఇందిరా గాంధి

కలకత్తాలో బంగ్లా దౌత్య కార్యాలయం నిర్వహణ

సోమవారంనుంచి పనులు ప్రారంభం : పాక్ సిబ్బంది మినహా తక్కినవారందరి హాజరు

కలకత్తా, ఏప్రిల్ 19— నిన్నటి వరకు ఇక్కడ పాకిస్తానీ డిప్యూటీ హైకమిషన్‌గా పని చేస్తూ నిన్ననే "బంగ్లాదేశ్ మిషన్"గా ప్రకటించుకున్న ఆఫీసు నేడిక్కడ పని ప్రారంభించింది. నేడు ఆఫీసుకు పశ్చిమ పాకిస్తానీయులు 30 మంది మినహా మిగతా సిబ్బంది అంతా హాజరైనారు.

ఈ ముప్పై మందిలోను సుమారు అరడజనుమంది సిబ్బంది నేటి ఉదయం కార్యాలయానికి వచ్చారుకాని, వారిని "బంగ్లాదేశ్ మిషన్" పంపించివేసింది.

ఈ అరడజను మంది ఎప్పుడు పాకిస్తాని సిబ్బంది కొత్తగా ఎప్పుడిన "బంగ్లాదేశ్ మిషన్" ఆఫీసు గేటువద్దకు చేరినప్పుడు వారిని లోనికి రానివ్వకుండా తూర్పుబెంగాలీ సిబ్బంది నిరాకరించింది. అప్పుడు వారు ప్రశాంతంగానే వెళ్ళిపోయారు.

"బంగ్లాదేశ్ మిషన్" కార్యాలయం భవనంపై బంగ్లా జాతీయజెండా రెపరెపలాడుతున్నది. ఆఫీసుచుట్టు మరికొందరు వ్యక్తులెవరో తిరుగుతున్నారు.

ఆఫీసు కార్యాలయం ప్రాంగణంలో పోలీసులు కాపలా వున్నారు. ఆఫీసుముందు బెంగాలీలో వ్రాసిన "బంగ్లాదేశ్ డిప్లొమాటిక్ మిషన్" అన్న పేరుగల పలకాన్ని వుంచారు.

చుట్టుపట్ల వున్న శ్రీ పురుషులు, పిల్లలు మిషన్ కార్యాలయం ముందు గుమికూడి వున్నారు. మోటారు వాహనాలవారు ఒక్కసారి ఆగి చూసిపోతున్నారు.

ఈ కొత్త కార్యాలయం సిబ్బందిని, పాకిస్తాన్ మాజీ డిప్యూటీ హైకమిషన్ సభ్యుల రక్షణ యిచ్చేందుకు ఏర్పాట్లు జరిగినట్టు ఒక సీనియర్ పోలీసు అధికారి చెప్పారు.

నిన్నటివరకు పాకిస్తాన్ మాజీ డిప్యూటీ హైకమిషనర్‌గా వున్న శ్రీ హుస్సేన్ అలీ 1948 లో పాకిస్తాన్ విదేశాంగ శాఖలో చేరారు.

శిక్షణ ముగిసిన పిదప ఆయన మూడవ కార్యదర్శి హోదాలో పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషన్‌లో చేరారు.

కలకత్తాలో జనవరిలో డిప్యూటీ హైకమిషనర్‌గా నియమితులైనారు. ఈ పదవికి ముందు ఆయన బెల్జియం, సౌదీ అరేబియా, లండన్, హోలెండ్, కరాచీ, బర్మా, ఆస్ట్రేలియాలలో పనిచేశారు.

అత్యాచారాలు జరిపినట్టు మార్షల్ లా అధికారుల ఒప్పుకోలు

గౌహతి, ఏప్రిల్ 19 — అమాయకపు ప్రజలపై సైన్యం అత్యాచారాలు జరిపినట్టు తూర్పు పాకిస్తాన్ గవర్నరు మార్షల్ లా పరిపాలకులు నిన్న రాత్రి ఒప్పుకున్నారు.

అయితే, దేశాన్ని విచ్ఛిన్నం కాకుండా రక్షించేందుకు శాంతిభద్రతలు నెలకొల్పేందుకు సైన్యం చర్యలు తీసుకోవలసి వచ్చిన దని ఆయన అన్నారు.

రేడియో పాకిస్తాన్ (ఢాకా)లో మాట్లాడుతూ ఆయన, "ప్రభుత్వ వ్యతిరేక, సంఘ వ్యతిరేక శక్తులపై సైన్యం చర్యలు తీసుకున్నప్పుడు, వీరిలో కొందరికి రక్షణ ఇచ్చారని, ఈ సమయంలో కొందరు అమాయక ప్రజలుకూడా నష్టాలకు గురికావలసి వచ్చినదనిఅన్నారు. అంతేకాని అమాయకపు పౌరులను యిబ్బందులు కల్గించే ఉద్దేశం సైన్యానికి లేదని ఆయన అన్నారు.

"సంఘ విచ్ఛిన్నకులు"ను దాచేవారు కష్టాలను కొనితెచ్చుకుంటారని ఆయన హెచ్చరించారు.

నిషేధింపబడిన అవామీలీగ్ పార్టీ సభ్యులందరు పాకిస్తాన్‌కు శత్రువులుకారని ఆయన అన్నారు.

దంగాలు చేస్తున్నారని శరణార్థులు వెల్లడించారు.

పాద్నా, నిల్‌ఫమరీగంజ్ ప్రాంతాలలో పాకిస్తాన్ సైనికుల హింసాకాండకు భయపడి వేలాది ప్రజలు ఇండియాకు వస్తున్నారు.

నాడియా జిల్లాలోకి ఇప్పటికి 50,000 మంది శరణార్థులు వచ్చారు.

తూర్పు బెంగాల్ శరణార్థులలో హెచ్చు మంది స్త్రీలు, పిల్లలు, వృద్ధులు.

శరణార్థులుగా వస్తున్న గూఢచారులు

హూగ్లీయా, ఏప్రిల్ 19— బంగ్లాదేశ్ నుంచి 200 మంది ఉద్ధ మాట్లాడేవారు శరణార్థులుగా ఇక్కడకు వచ్చారు.

వీరు స్థానిక మసీదులో వుంటున్నారు. వీరిలో హెచ్చు మంది గూఢచారులని అంటున్నారు.

అవామీలీగ్‌లో "తలదిరుగెక్కిన మైనారిటీ" వర్గం "పాకిస్తాన్ మెజారిటీ వర్గం గొంతుకను నొక్కివేసిన"దని ఆయన లోపించారు. నేడు తూర్పు పాకిస్తాన్‌లో పరిస్థితి నడుస్తోంది ఈ మైనారిటీవర్గమే దాధ్యరాలని ఆరోపించారు.

ఈ ప్రకటనచేసినది గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ టిక్కాఖాన్ అని రేడియో పాకిస్తాన్ ప్రకటించింది.

పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చినందున పుర్యోగులంతా తిరిగి పనులలో ప్రవేశించవలసిందిగా ఆయన కోరారు.

తూర్పు పాకిస్తాన్ ప్రస్తుత కల్లోలాలు మూలంగా ఆర్థికంగా దెబ్బతిన్నమాట వాస్తవమేనని అంగీకరిస్తూ, రాష్ట్రం పునర్నిర్మాణానికి ప్రజలు కలిసిరట్టుగా పనిచేయాలని కోరారు.

కలకత్తాలోని పాక్ హైకమిషన్ సిబ్బంది నిర్ణయం

వ్యాఖ్యానించడానికి ఢిల్లీ వర్గాల నిరాకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 — సూచన బంగ్లాదేశ్ రిపబ్లిక్ పట్ల విధేయత ప్రకటిస్తూ నిన్న కలకత్తాలోని పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషన్ సిబ్బంది తీసుకున్న నిర్ణయంపై వ్యాఖ్యానించడానికి భారత ప్రభుత్వ అధికార వర్గాలు నిన్న రాత్రి నిరాకరించాయి.

ఎలాటి వ్యాఖ్యలు చేయడానికి ముందు తాజా పరిణామాలవల్ల దౌత్యపరమైన ఎలాటి పరిణామాలు పుంటాయన్న విషయమై అధికారులు పరిశీలిస్తున్నారు.

ఇండియా నైతిక సహాయం : శ్రీ హుస్సేన్ అలీ ప్రశంస

బంగ్లాదేశ్ ప్రజల పోరాటాన్ని భారత దేశం బలపర్చి, సానుభూతి ప్రకటించడం పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకోవడమేనన్న పాకిస్తాన్ ఆరోపణను కలకత్తాలోని పాకిస్తాన్ మాజీ డిప్యూటీ హైకమిషనర్ శ్రీ హుస్సేన్ అలీ నిన్న ఖండించారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వానికి విధేయత ప్రకటించినందుకు కలకత్తాలోని పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషనర్ శ్రీ హుస్సేన్ అలీ అభినందిస్తూ ఢిల్లీలోని హైకమిషన్ కార్యాలయానికి వెళ్ళిన ఇద్దరు మాజీ తూర్పు బెంగాలీ దౌత్య ప్రతినిధులు ఒక సందేశం విడుదల చేస్తూ నిన్న సాయంత్రం శ్రీ అలీ డిప్యూటీ హైకమిషన్ కార్యాలయంపై బంగ్లా జెండాను ఆవిష్కరించిన సంగతి వారికి తెలిసి ఉండదని అన్నారు.

శ్రీ అలీ నిన్న రాత్రి ఆలిండియా రేడియో "స్పాట్ లైట్" కార్యక్రమంలో పాల్గొంటూ పైవిధంగా అంటించారు.

భారత దేశం బంగ్లాదేశ్‌కు నైతిక సహాయం అందిస్తున్నదని బంగ్లాదేశ్‌నుంచి భారత దేశానికి తరలి వస్తున్న కుటుంబాలను అదుపుచేస్తున్నదని ఆయన అన్నారు.

ఈ చర్యలే శాంతియైతే, అంగీకరించవలసిందే; కాని భారతదేశం చేస్తున్న పని మంచి కోసం, ధర్మం కోసం, యావన్మంది ప్రజలకోసం అని గుర్తించాలని శ్రీ అలీ అన్నారు.

శ్రీ జాబ్బార్ నాయకత్వాన ఏర్పడిన ప్రభుత్వం "బంగ్లాదేశ్‌కు సరైన, న్యాయమైన, ధర్మబద్ధమైన ప్రజా ప్రభుత్వం" అని శ్రీ అలీ అన్నారు.

ఈ ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్ ప్రజల విశ్వాసం చూరగొన్నదని ఆయన అన్నారు.

బంగ్లా ప్రభుత్వం తమను ఏమిచేయమని కోరితే అది చేయడానికి సిద్ధంగావున్నామని ఆయన అన్నారు.

శ్రీ అలీ తన ప్రసంగంలో ప్రస్తుత పరిస్థితిని దారితీసిన పరిస్థితులను వివరించారు.

లండన్‌లో ప్రదర్శన

తూర్పు బెంగాల్‌లో విడుదలైన "బంగ్లాదేశ్ రిపబ్లిక్" పత్రికాప్రతిని ఎగురవేస్తూ బ్రిటన్ నలుమూలలనుంచి ఆరు వేలమంది తూర్పు పాకిస్తానీయులు నిన్న లండన్‌లోని ట్రాఫాల్గర్ స్క్వేర్ వద్ద ప్రదర్శన జరిపారు.

ప్రదర్శనలు నగరమంతటా సాగుతూ పూలే గింపుచేశారు. కర్రపాలాన్ని హత్యకాండను సూచిస్తూ చెమ్మటలయిన యాక్టో ఫాన్ సంకేతమా నినాదాలయిస్తూ ప్రదర్శన పట్టుకున్నారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వంపట్ల విధేయత ప్రకటించినందుకు లండన్‌లోని పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషనర్ శ్రీ హుస్సేన్ అలీని అభినందిస్తూ ఢిల్లీలోని హైకమిషన్ కార్యాలయానికి వెళ్ళిన మాజీ తూర్పు బెంగాలీ దౌత్య ప్రతినిధులు ఒక సందేశం ఇవ్వడం జరిగింది.

నిషేధాజ్ఞలు ధిక్కరించి 21 వ తేదీన ప్రదర్శనలు

23 వ తేదీన మంత్రుల గృహాలవద్ద ధరణ

జరపాలని ఎన్. జి. ఓ. ల నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఏప్రిల్ 19— ఈ నెల 21 వ తేదీన పట్టి పరిణామాలకైనా సిద్ధపడడానికి రాష్ట్ర నాన్ గజిటెడ్ ఉద్యోగులు ప్రదర్శనలు జరపాలని సంయుక్త కార్యాచరణ సమితి ఉపసంఘం నిర్ణయించినట్టు కన్వీనర్ శ్రీ ఐ బి రామకృష్ణారావు నేడిక్కడ విలేకరులకు తెలియజేశారు.

ఆర్డినెన్సుతో సహా రాష్ట్ర ప్రభుత్వం చెదరింపులను లెక్కపెట్టకుండా ఈ నెల 12 వ తేదీనుంచి ఉద్యోగులలో 98 శాతం సమ్మె చేస్తూవుండగా ప్రభుత్వం ఏకపక్షం ప్రకారం షిల్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నదని, ఉద్యోగులను చెదరగొట్టడమే ప్రభుత్వం లక్ష్యమని ఆయన విమర్శించారు.

పరిస్థితుల నన్నింటిని గమనించిన సంయుక్త కార్యాచరణ సమితి పరిణామాలు ఫలితాలు ఎలా వున్నప్పటికీ ఊరేగింపులు, ప్రదర్శనలు ఈ నెల 21 వ తేదీన జరపడానికి నిశ్చయించినట్టు కన్వీనర్ చెప్పారు.

సమ్మె చేస్తున్న ఉద్యోగుల స్థానే ఏదో కొద్ది మందిని ప్రభుత్వం నియమించిందని అంటూ విద్యావంతులైన యువకులు తప్పు తప్పి దాన్ని గుర్తించి ఈ తాత్కాలిక ఉద్యోగాలను వదలి సోదర ఉద్యోగులకు తోడ్పడాలని కోరారు.

ప్రభుత్వం తన అత్యవసరానికి నియమిం

(మిగతా 3 వ పేజీలో)

పలుతికోర్ వద్ద 400 మంది పాక్ సైనికుల వధ

షిలాంగ్, ఏప్రిల్ 19—సిల్హెట్ జిల్లాలో పలుతికోర్ విమానాశ్రయం సమీపంలో మూడు రోజులపాటు జరిగిన యుద్ధంలో కనీసం 400 మంది పశ్చిమ పాకిస్తాన్ సైనికులు మరణించారు.

హెల్లారు కాప్టర్లకు విమానాశ్రయం నిరుపయోగమయింది.

మూడు సోవర్ జెట్ విమానాలు, రెండు పోకర్ ఫ్రెండ్‌షిప్ విమానాలు నాశనమయ్యాయి.

14 మంది పాక్ సైనికుల లొంగుబాటు

భారతీయ సరిహద్దు భద్రతా దళాలకు

షిల్లాంగ్, ఏప్రిల్ 19—తూర్పు బెంగాల్‌లోని తమ స్థావరాలనుంచి పారిపోయి వచ్చి భారతీయ సరిహద్దు భద్రత దళంకు లొంగిన 14 మంది పశ్చిమ పాకిస్తాన్ సైనికులను స్థానిక జైలులో వుంచారు.

14 మంది లోను ఎనుగురు పాకిస్తాన్ సైన్యానికి చెందినవారు మిగిలిన వారు తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ దళానికి చెందినవారు.

తరువాత్పల్లికి చెందిన మాజీ కాంగ్రెసు పార్లమెంట్ సభ్యుడు శ్రీ మత్తయ్య ఏళ్ళెను హత్య చేసినట్టు మధురై వార్త.

"బంగ్లాదేశ్ సహాయార్థం ఇతోధికంగా విరాళాలు"

రాష్ట్ర ప్రజలకు తూర్పు బెంగాల్ ఫోరమ్ చైర్మన్ శ్రీ చెన్నపరెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 19— కూడు-గుడ్డ కోల్పోయి అత్యంత దయనీయస్థితిలో వున్న బంగ్లాదేశ్ ప్రజల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఉదారంగా విరాళాలివ్వాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, తూర్పు బెంగాల్ ఫోరమ్ చైర్మన్ శ్రీ చెన్నపరెడ్డి నేడు విజ్ఞప్తి చేశారు.

విజ్ఞప్తి పూర్తి పాఠం :

తూర్పు బెంగాల్‌లో పాకిస్తాన్ నాయకులు జరుపుతున్న నిత్యహత్యాకాండ దుర్భరమైంది; హృదయ విదారకమైనది.

"బంగ్లా ప్రజలు తమ స్వాతంత్ర్య పరిరక్షణకు దుష్టశక్తులను అడుగడుగున ప్రతిఘటిస్తూ, జరుపుతున్న పోరాటానికి సమస్త ప్రపంచపౌరులు-ముఖ్యంగా భారతీయులు నైతికంగా, ఆర్థికంగా సహకరించవలసిన సమయం ఏర్పడింది.

"కూడు-గుడ్డ నేడు కోల్పోయి అత్యంత దయనీయస్థితిలో వున్న బంగ్లా ప్రజల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఉదారంగా విరాళాలిచ్చి తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

పోరమ్ కార్యాలయం శ్రీ చెన్నపరెడ్డి నివాసగృహంలోనే వుంది. చిరునామా: 4వ రోడ్డు-బంజారాహిల్స్, హైదరాబాద్ 34.

కృతజ్ఞతాంజలి

ది 16-4-71 న విజయవాడలో జరిగిన

మా కుమార్తె సౌభాగ్యవతి రత్నమాణిక్యం, చిరంజీవి తుమ్మల ప్రేమలాల్ వివాహమహోత్సవం సందర్భంలో స్వయంగా హాజరై వధూవరులను ఆశీర్వదించిన శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు, శుభాకాంక్షలు పంపిన పెద్దలకు మా హృదయపూర్వకమైన కృతజ్ఞతాభివందనాలు. ఇట్లు,

విజయవాడ. 19-4-71. అట్లూరి వెంకట్రామయ్య, లక్ష్మీకాంతమ్మ.

వారధి (వారపత్రిక)

పేజీలు: 8 విడిప్రతి: 25పై సాలువందా: రు.12

ఎడిటర్: దివ్యప్రభాకర్ గౌరవ సంపాదకులు: ఆర్.ఎస్.మూర్తి బిజినెస్: ఎస్.ఎం.రాజిగారి

విమర్శలు, సమీక్షలు, కథలు, వ్యాసాలు, జోక్స్, వగైరాలతో వెలువడుతుంది.

వారధి నిర్వహిస్తున్న 'యువధారలు' (సంఘ నేడా సంస్థ) శాఖలను అన్నిపట్టణాల్లో, పల్లెల్లో ఏర్పాటుచేసుకోవచ్చును. (గుంటూరు, విజయవాడ శాఖలు ఏర్పాటైనాయి)

అనుభవంగలిగి, కాపీకి రు. 2లు చొప్పున ధరావతు కట్టగల ఏజెంట్లు ఆంధ్రప్రదేశ్ అంతటా కావాలి (10 కాపీలకు తక్కువ ఏజెన్సీ యివ్వబడదు.)

[పాఠకుల కోర్కెపై 8 పేజీల (25పై)లో మీ నెలకుంటి విమర్శలచేయబడ్డాం. కనుక 4 పేజీల (10పై)లో వారధి వెలువడదు.]

ఏజంట్లకు వారధి Phone : 6770
చెరుకుపల్లివారి వీధి, అరండల్‌పేట — విజయవాడ — 2.

1971 ఏప్రిల్ 20 మంగళవారం
శ్రీ విరోధికృతునామ సంవత్సర చైత్ర బహుళ దశమి
దశమి రా॥ 1–47 ధనిష్ఠ: రా॥ 1–50
వర్జ్యం: ఉ॥ 7–06 నుంచి 8–36 వరకు
• • •
1971 ఏప్రిల్ 21 బుధవారం
శ్రీ విరోధికృతునామ సంవత్సర చైత్ర బహుళ ఏకాదశి
ఏకాదశి: రా॥ 11–02 శతభిషం: రా॥ 11–51
వర్జ్యం ఉ॥ 8–26 నుంచి 9–54 వరకు
" తె॥ 5–38 నుంచి

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

సేన్ వర్మ సుభాషితాలు

మొన్న జరిగిన మధ్యంతరపు ఎన్నికలలో ఓటర్ల జాబితాలు తప్పుల తడకలుగా వున్నాయని దాదాపు అన్ని రాష్ట్రాలనుంచి ఫిర్యాదులు వచ్చాయి కొన్నిచోట్ల జీవులను విగత జీవుల జాబితాలో చేర్చివేశారు అలాగే మరణించినవారి పేర్లు కొన్నిచోట్ల ఓటర్ల జాబితాలో కనబడ్డాయి.

మధ్యప్రదేశ్‌లో ఒక పార్లమెంటు సభ్యుని (శ్రీ హెచ్ వి. కామత్) పేరు ఓటర్ల జాబితాలోనే లేనందువల్ల ఆయన ఎన్నికలలో పోటీచేయడానికి వీలులేక విరమించుకోవలసి వచ్చింది కాగా, ఒక మంత్రి ఓటుచేయడానికి పోలింగు కేంద్రానికి వెళ్లేసరికి తన పేరు మరణించినవారి జాబితాలో వుండడం చూచి ఆయన విస్తుపోయిన ఉదంతం కూడా వినవచ్చింది.

అనేక ప్రాంతాలలో ఆడపేర్లు మగపేర్లుగాను, మగపేర్లు ఆడపేర్లుగాను పడినందువల్ల పోలింగు అధికారులు అభ్యంతరం చెప్పిన ఫలితంగా పెక్కుమంది ఓటుచేయకుండానే తిరిగి వెళ్లిపోయినట్టు వార్తలు వచ్చాయి ఇక ఓటర్ల జాబితాలలో అచ్చుతప్పులు కోకొల్లలు. ఇందువల్ల కూడా చాలామంది తమ ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు.

ఓటర్ల జాబితాలలో అవకతవకలు తమిళనాడులో జరిగినంతగా దేశంలో మరెక్కడా జరగలేదని చెప్పవచ్చు. అక్కడ కొన్ని ప్రాంతాలలో అక్కడి జనసంఖ్యకు మించిన ఓటర్ల జాబితాలో వుండడం, ఒక ప్రాంతంలోని ఓటర్ల పేర్లు మరొక ప్రాంతంలో వుండడం జరిగింది. ముఖ్యంగా కొన్నిచోట్ల అగ్రవర్ణాల, అగ్రవర్ణాల పేర్లు తీసివేసి, ఇతరుల పేర్లను చేర్చడం కూడా జరిగిందని ఆరోపణలు వచ్చాయి.

కాగా, ఈ ఫిర్యాదులకు మన చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ సేన్ వర్మ మొన్న యిచ్చిన సమాధానం బహు విచిత్రంగా వున్నది. ఆయన వాదం సారాంశమిది:

"దేశ జనాభాలో వయోజనుల సంఖ్య-21 సంవత్సరాలు పైబడినవారి సంఖ్య–సగం పుంటుందని నిపుణుల అంచనా. మొన్నటి మధ్యంతరపు ఎన్నికల ఓటర్ల జాబితాల ప్రకారం మొత్తం ఓటర్ల సంఖ్య 27 కోట్ల 50 లక్షలు. అంటే మొన్న నేకరించిన జనాభా లెక్కల ప్రకారం మొత్తం దేశ జన సంఖ్య అయిన 54 కోట్ల 10 లక్షలలో ఇది సగానికంటె కొంచెం ఎక్కువే. కాబట్టి, ఈ రెండు అంకెలు సరిపోయినందున, ఓటర్ల జాబితాలలో తప్పులున్నవన్న వాదం సరికాదు."

ఇది వాదం కాదు–వితండవాదం. ఓటర్ల జాబితాలు అచ్చుతప్పులున్నవని. వున్నవారి పేర్లు లేకపోగా, అసలు లేనివారిపేర్లు వాటిలోకి ఎక్కించబడి, ఇంకా ఎన్నో అవకతవకలు జరిగినవన్నది ఫిర్యాదు కాగా, ఓటర్ల సంఖ్య, జనాభా లెక్కలు సరిపోయినవి కాబట్టి, ఈ ఫిర్యాదుకు అర్థం లేదని శ్రీ సేన్‌వర్మ చెప్పడ అసందర్భ; అసంగతం. ఇది ఆకుకు అందక, పోకకు పొందని జవాబు

ఇప్పటి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ధోరణి మొత్తం మీద ఈ తీరులోనే వుంటున్నది. ఆయన అంగా మాట్లాడుతున్నారు. సందర్భశుద్ధి లేకుండా మాట్లాడుతున్నారు అని. [illegible] చీఫ్ ఎలక్షన్ కమిషనర్ పదవిలో శ్రీ సుకుమార్ సేన్ హయాంలో కాని, శ్రీ టి. వి. టి. సుందరం హయాంలో కాని వున్నంతటి ప్రతిష్ఠ లేదు

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ పదవి స్వతంత్రమైనట్టిది రాష్ట్రపతి పదవివలెనే అది రాజకీయాలకు అతీతమైనట్టిది రాజకీయ పక్షాలకు పక్షపాతాలకు అతీతంగా వుండవలసిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నట్లు అనుమానించవలసి వస్తున్నది

ఎవరైనా నిష్పాక్షికంగా వుండడమేకాదు, నిష్పాక్షికంగా వున్నట్టు కనిపించాలి కూడా. కాని, కొన్ని సందర్భాలలో మన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అలా కనిపించడం లేదు. ఎన్నికల జాబితాలలో అవకతవకలున్నవని ఫిర్యాదులు రాగా, వాటిని తేలికగా కొట్టిపారేస్తూ సందర్భశుద్ధి లేకుండా డొంకతిరుగుడుగా మొన్న ఆయన చెప్పిన అర్థరహితమైన, హాస్యాస్పదమైన సమాధానమే ఇందుకు సరికొత్త నిదర్శనం.

తిరుగుబాటుదారుల కార్యకలాపాలు

సింహళ సైనికాధికారి వివరణ

కెనాళ్ళ (సింహళం), ఏప్రిల్ 19— తిరుగుబాటుదారుల కార్యకలాపాలు ప్రధానంగా ఇక్కడి రబ్బర్, తేయాకు తోటల ప్రాంతంలో కేంద్రీకృతమైనవని సింహళ సైనికాధికారి ఒకరు చెప్పారు

పెక్కు సాయుధ శకటాలకు, ఒక పదాతి దళానికి, సాయుధ పోలీసులకు సారథ్యం వహిస్తున్న కలసరీ రాణాతుంగ, తిరుగుబాటు దారులసంఖ్య అయిదు వేల వరకు వుండవచ్చునని చెప్పారు.

యువ తిరుగుబాటు దాడులు పెక్కుపోలీస్ స్టేషనును ఆక్రమించుకొన్నారని ఆయన అన్నారు.

అణచివేత కార్యక్రమం దీర్ఘకాలం సాగితే తిరుగుబాటుదారులు అజ్ఞాత వాసంలోనికి వెడతారేమోనన్న భయసందేహాలను ఆయన వెల్లడించారు.

సోవియెట్ చే ఉపగ్రహ ప్రయోగం

మాస్కో రేడియో ప్రకటన

మాస్కో, ఏప్రిల్ 19— సోవియెట్ యూనియన్ నేడు భూకక్ష్యలోకి "శాస్త్రీయ పరిశోధన కేంద్రాన్ని" ప్రయోగించిందని మాస్కో రేడియో ప్రకటించింది.

ఈ కేంద్రానికి "శాల్యూట్" అని పేరు పెట్టారని రేడియో వెల్లడించింది. అయితే, ఈ ఉపగ్రహంలో మనుషులున్నారా లేరా అన్న విషయం తెలుపలేదు.

తరువాత కొద్దిసేపటికే, ఈ ఉపగ్రహ లక్ష్యాలను గురించి సోవియెట్ వార్తా సంస్థ టాస్ వివరించింది

ఈ ఉపగ్రహం భూమికి దూరంగా వెళ్ళినప్పుడు 222 కిలోమీటర్ల దూరంలోను, దగ్గరకు వచ్చినప్పుడు 200 కిలోమీటర్ల దూరంలోను వుంటుందని టాస్ వెల్లడించింది.

ఈఉపగ్రహం భూమిచుట్టూ 88.5 నిమిషాలకు ఒకసారి తిరుగుతుంది.

ఉపగ్రహంలోని పరికరాలు, శాస్త్రీయ సాధనాలు సక్రమంగా పనిచేస్తున్నాయని టాస్ వెల్లడించింది.

మనుషులు లేని ఉపగ్రహాలను సోవియెట్ యూనియన్ స్వయంవలిత శకటాలని పిలుస్తుంది.

అయితే నిన్న ప్రయోగించిన ఉపగ్రహం గురించి రష్యా ఈమాట ఉపయోగించలేదు.

కొత్తగా మనుష్యులతో రోదసీ నౌకను ప్రయోగించడానికి ఇది నాంది కావచ్చునని బ్రిటిష్ రోదసీనిపుణుడు సర్ బెర్నార్డ్ లొవెల్ చెప్పారు.

మంచు పరికరాలను వదిలి, తరువాత మనుష్యులను పంపవచ్చునని జోడ్రల్ బ్యాంకి అబర్వేటరీ డైరెక్టరు చెప్పారు.

అయితే ఎ విషయం అచ్చితంగా చెప్పడం కష్టమని ఆయన అన్నారు.

మౌలానా భాషానీ

ఇండియాలో రాజకీయ ఆశ్రయం కోరవచ్చునట

బొంబాయి, ఏప్రిల్ 19 — జాతీయ అవామీలీగ్ నాయకుడు మౌలానా భాషానీ త్వరలో వెడుతున్నట్టు తెలియవచ్చింది.

ఆయన ఇటీవల అస్సాంలో కేంద్ర మంత్రి శ్రీ మెయినుల్ హక్ చౌధురిని కలుసుకొన్నారు.

భాషానీ ఇటీవల బంగ్లాదేశ్ ప్రధాని శ్రీ తాజుద్దీన్ అహమ్మద్‌ను, అవామీలీగ్ అగ్రనాయకులను కలుసుకొన్నారు.

ఈ పరిస్థితి దృష్ట్యా భాషానీ న్యూఢిల్లీ రావడం విశేష ప్రాధాన్యంవుందని పరిశీలకులు భావిస్తున్నారు.

భాషానీ ఇండియాలో రాజకీయ ఆశ్రయం కోరవచ్చునని తెలుస్తున్నది.

23 వ తేదీన శ్రీ సంజీవయ్య హైదరాబాద్ రాక

హైదరాబాద్, ఏప్రిల్ 19— కొత్త కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య రాష్ట్రంలో అయిదు రోజుల పర్యటన నిమిత్తం ఏప్రిల్ 23 వ తేదీన ఇక్కడికి వస్తున్నారు.

శ్రీ సంజీవయ్య తన కొత్త పదవిని స్వీకరించిన తర్వాత రాష్ట్రాన్ని సందర్శించడం ఇదే ప్రథమం. ఆయనకు విమాన శ్రయంలో నగర కాంగ్రెసు తరఫున ఘన స్వాగత మిస్తారు. ఆ రోజు సాయంత్రం శ్రీ సంజీవయ్యకు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సన్మానం జరుపుతుంది.

శ్రీ సంజీవయ్య ఏప్రిల్ 26 వ తేదీన తన స్వస్థలమైన కర్నూలు వెడతారు.

బంగ్లాదేశ్‌కు పాకిస్తాన్ అన్యాయాలు – కొన్ని వివరాలు

ఆనాడు అమెరికా ప్రజలు బ్రిటన్‌కు వ్యతిరేకంగా ఎందుకు స్వాతంత్ర్య పోరాటం జరిపారు? సోవియెట్ ప్రజలు జార్‌కు వ్యతిరేకంగా ఎందుకు విప్లవం లేవదీశారు? భారత ప్రజలు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఎందుకు స్వాతంత్ర్యోద్యమం లేవనెత్తారు? అనేక ఆసియా, ఆఫ్రికా దేశాలు ఎందుకు స్వాతంత్ర్యోద్యమాలు సాగించినాయి? అనాడు వీరందరు ఏ కారణాల కోసం పోరాటాలు కొనసాగించారో నేడు అదే కారణాల కోసం అంటే- వలసపాలనకు వ్యతిరేకంగా, దోపిడికి వ్యతిరేకంగా, దానినత్వానికి వ్యతిరేకంగా, పెత్తందారీతనానికి వ్యతిరేకంగా, మానవ హక్కుల కోసం, మనిషి మనిషిగా బ్రతకడంకోసం- బంగ్లాదేశ్ ప్రజలు పోరాటం జరుపుతున్నారు.

ఈనాడు బంగ్లాదేశ్ ప్రజలు ఏవో కొన్ని రాజకీయ సర్దుబాట్లకోసం పోరాటం జరపడంలేదు. అదంతా ఎనాడో దాటిపోయింది. స్వతంత్రంగా బ్రతకాలనే కోర్కె వారిలో బలీయమైనది. తమ దేశాన్ని అన్ని విధాలా దోచుకుంటూ, తమ భాష, సంస్కృతి వాగ్రికతలను సమూలంగా నాశనం చేస్తున్న ముష్కరులతో వీరోచిత పోరాటం జరుపుతున్నారు.

25 సంవత్సరాలుగా బంగ్లాదేశ్ ప్రజలు పాకిస్తాన్ పాలకుల చేతులలో పడరానిపాట్లు పడ్డారు. సహించరాని అవమానాలకు, అగచాట్లకు గురైనారు. ఈనాడు బంగ్లాదేశ్ ప్రజలలో ఇంతగా స్వాతంత్ర్యేచ్ఛ కలగడానికి కారణం ఇన్నాళ్ళుగా పాకిస్తాన్ పాలకులు అనుసరిస్తున్న విధానాలే అని చెప్పడం పరిపూర్ణాదాశం. పశ్చిమ పాకిస్తాన్ తూర్పుపాకిస్తాన్‌ను ఒక వలస ప్రాంతంగానే పరిగణించింది కాని తమ సోదరులనే భావంతో చూడలేదనేది ఈ క్రింది విషయాలు పరిశీలిస్తే తేలిపోతుంది

తూర్పు పాకిస్తాన్ జనాభా ఏడు కోట్ల 20 లక్షలు కాగా పశ్చిమ పాకిస్తాన్ జనాభా అయిదు కోట్ల 80 లక్షలు మాత్రం. అంటే దేశ జనాభా పశ్చిమ పాకిస్తాన్ ప్రజలు 44 శాతం ఈ 44 శాతం ప్రజలే విదేశాల నుంచి వచ్చే ఆర్థిక సహాయంలో 70 శాతం గుంజుకుంటున్నారు. పాకిస్తాన్ ప్రభుత్వం ఖర్చు చేసే సొమ్ములో 80శాతం పశ్చిమపాకిస్తాన్‌కే దక్కేది. పశ్చిమ పాకిస్తాన్‌కన్నా తూర్పు పాకిస్తాన్‌లో అన్ని విధాలా సారవంతమైన భూములు. సాధనసంపత్తులు వున్నా తూర్పు పాకిస్తాన్‌కన్నా పశ్చిమ పాకిస్తాన్ తలసరి ఆదాయం హెచ్చుగా వున్నది. 1948-50 సంవత్సరాలలో తూర్పు పాకిస్తాన్ తలసరి ఆదాయం కన్నా పశ్చిమ పాకిస్తాన్ తలసరి ఆదాయం 18 శాతం హెచ్చుగా వుండేది. మూడవ ప్రణాళికలో ఈ వ్యత్యాసాన్ని తగ్గించుతామని పాకిస్తాన్ పాలకులు తూర్పు పాకిస్తాన్ ప్రజలకు ఆశ పెట్టారు. కాని, వాస్తవానికి వారు వాగ్దానం చేసినదానికి సరిగా వ్యతిరేకంగా జరిగింది–కాదు. చేశారు. 1970 నాటికి రెండు పాకిస్తాన్‌ల మధ్య తలసరి ఆదాయం వ్యత్యాసం 37.9 శాతానికి పెరిగింది.

దేశంలో 56 శాతం జనాభా కల తూర్పు పాకిస్తాన్‌కు ఉద్యోగాల కేటాయింపు విషయంలో కూడా దారుణమైన అన్యాయమే జరిగింది. పాకిస్తాన్ సైన్యంలో తూర్పు పాకిస్తాన్‌వారు 10 శాతం లోపే! పెద్ద ఉద్యోగాలలో కూడా వీరికి 14 శాతం మాత్రమే అర్హమైనాయి. పశ్చిమ పాకిస్తాన్ పాలకుల అభిప్రాయం ప్రకారం తూర్పు బెంగాల్ ప్రజలు ప్రభుత్వంలో ఉన్నతోద్యోగాలకు అనర్హులనే వారు కారట! సైన్యంలోకి వారు అసలే పనికిరారట! వారి పరిశోధన ప్రకారం తూర్పుబెంగాలీ ప్రజలు "బలహీనం, అసహ్యంగా వుండే పిరికివంద"లట

ఇంతెందుకు? పశ్చిమ పాకిస్తాన్ పాలకులు తూర్పు బెంగాల్ ప్రజలను ఎంత చులకనగా చూస్తున్నారో ఈమధ్య తూర్పు బెంగాల్ తుపాను వచ్చి 10 లక్షలమంది మరణించినప్పుడు పశ్చిమ పాకిస్తాన్ వైఖరి గుర్తు తెచ్చుకుంటే సరిపోతుంది.

ఆ సందర్భంలో అమెరికాలోని "టైమ్స్" పత్రిక ఈ విధంగా వ్రాసింది.

"తుఫాను సంభవించిన నాలుగు రోజుల తర్వాత కూడా తూర్పు పాకిస్తాన్ గవర్నర్ జనరల్ అడ్మిరల్ హసన్ తుఫానులో 16 వేల మంది మాత్రమే మరణించారంటూ తక్కువ అంచనా వేస్తూ వచ్చాడు. చచ్చినవారు చాలగా, కొంతమంది కొన ఊపిరితో నీళ్ళపై తేలియాడుతున్నారని పత్రికావార్తలు వచ్చినా కేంద్ర ప్రభుత్వం వారికోసం గాలింపు చర్యలు తీసుకోవలసినంతని నౌకాదళాన్ని ఆదేశించలేదు... ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ ఈ ఘోర విపత్తు జరిగిన 13 రోజుల తర్వాతగాని తూర్పు బెంగాల్ ప్రజల కడగండ్లు చూడడానికి రాలేదు."

దీన్నిబట్టి తేలేదేమిటి? పశ్చిమ పాకిస్తాన్ తూర్పు బెంగాల్ ప్రజలను ఎంతో నీచంగా, చులకనగా పరిగణించినట్టు స్పష్టంకావడం లేదా? తూర్పు పాకిస్తాన్‌ను వలస ప్రాంతంగా మాత్రమే చూస్తూ వచ్చారని తేటతెల్లం కావడంలేదా? రాజకీయాలు వదిలిపెటి, మానవతా దృక్పథంతో చూసినా తూర్పు బెంగాల్ ప్రజలు పాకిస్తాన్ పాలనలో పడరానిపాట్లు పడుతున్నారని స్పష్టంకావడంలేదా?

అత్యధికమైన పెడారిటీతో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల ప్రభుత్వం ఏర్పడకుండా సైనిక జాన్తా విధించి ఎగిరించిన అమాయక ప్రజలను నిలువునాబాదడం ఏ అంతర్జాతీయ న్యాయస్థానం ఆమోదిస్తుంది? దేశంలో ఏ కొద్దిమందో సాయుధులై ఏ కొద్ది ప్రాంతాన్నో విధ్వంసాలు దౌర్జన్యానికి దిగడం వేర్పాటు ధోరణి కావచ్చునాగక! కాని, నేటి తూర్పు బెంగాల్ పరిస్థితి అది కాదే! తూర్పు బెంగాల్‌లో నూటికి నూరుమంది ప్రజలు సైనిక నియంతృత్వాన్ని, పశ్చిమ పాకిస్తాన్ పెత్తందారీతనాన్ని ఎదురిస్తున్నారు కదా! అలా కాకపోయిన, పాకిస్తాన్ మొత్తంగా తీసుకున్న అత్యధిక ప్రజలు అవామీలీగ్ నాయకుడు రహ్మాన్ నాయకత్వాన్ని సమర్థిస్తున్నారని తేలలేదా? గదా! నేషనల్ అసెంబ్లీలో ఎక్కువ సీట్లు గెలుచుకున్నది అవామీలీగే కదా! అవామీలీగ్ ప్రభుత్వం ఏర్పడకుండా చేయడంవేర్పాటు ప్రజల అభిప్రాయాన్ని కాలరాచడమే కాదా?

ఏ దేశంలోనైనా మెజారిటీ ప్రజల అభిప్రాయం ప్రకారం ప్రభుత్వం ఏర్పడడం సహజం దాన్ని గుర్తించడం ప్రపంచ దేశాల కర్తవ్యం. కాని, నేడు జరుగుతున్నదేమిటి? మెజారిటీ ప్రజల అభిప్రాయాన్ని భగ్నంచేయడంతో నిరాయుధులైన అసంఖ్యాక ప్రజలను ఒక సైనిక నియంత కాల్చివేస్తూవుంటే చూస్తూ వూరుకుంటున్నాయి ప్రపంచ దేశాలు. పైగా ఇది పాకిస్తాన్ "సొంత వ్యవహారం" అని భావిస్తున్నాయి. ఏ సైనిక నియంతఅయిన ఇష్టం వచ్చినట్టు లక్షలాది ప్రజలను కాల్చి చంపడం, ఒక జాతిని మొత్తంగా నిర్మూలించడం "సొంత సమస్య" అని భావించినట్టయితే ఆనాడు హిట్లర్ చేసిందికూడా ఇంతకన్నా ఎక్కువ నేమీ కాదేమో! ఈ దృష్టితో చూస్తే దక్షిణాఫ్రికాలోను, రొడేషియాలోను తెల్లవాళ్ళు చేస్తున్న అమానుష చర్యలు "సొంత వ్యవహారం" కిందికే వస్తాయిగదా!

ఏమైనా, ప్రపంచ రాజ్యాలు ఈనాడు తూర్పు బెంగాల్‌లో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను గ్రహించడంలేదనే చెప్పవలసి వస్తుంది. లేదా గ్రహించికూడా పాక్ నియంతకు ఎక్కడ ఆగ్రహం వస్తుందోనని బుద్ధి పూర్వకంగా మౌనం దాటవేస్తున్నాయోమోనని కూడా అనుకోవలసి వస్తున్నది.

భవిష్యత్‌లో ఏమిజరుగనున్నదో ఈ తూర్పు బెంగాల్ ప్రజలు సాగిస్తున్న వీరోచిత పోరాటం ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా మానవత్వపు విలువల కొరకు, ప్రజాస్వామ్య సిద్ధాంతాల కొరకు పోరాడుతున్న సమరంగా ఇప్పటికైనా ప్రపంచ దేశాలు గుర్తించడం అవసరం.

మూగనోము వహిస్తున్న ఐక్యరాజ్య సమితి కూడా తూర్పు బెంగాల్ వాస్తవ పరిస్థితులను గుర్తించడం దాని మనుగడకే చేటు. మానవ హక్కులను పరిరక్షించడమే ప్రధానాశయంగా చెప్పుకొంటున్న ఐక్యరాజ్యసమితి తూర్పు బెంగాల్‌లో మానవ హక్కులను కర్కశంగా నేలరాస్తూవుంటే మిన్నకుండడం ఆత్మహత్యా సదృశమే.

—శ్రీ వేమూరి జగపతిరావు

'చైనా బెదరింపులకు లొంగడం కల్ల'

ఏ దురాక్రమణనైనా త్రిప్పికొట్టగల శక్తి ఇండియాకు కలదని కేంద్రమంత్రి సేఠీ ప్రకటన

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించాలని పలువురి విజ్ఞప్తి

ఇందోరీ, ఏప్రిల్ 19—

ఏ దురాక్రమణనైనా త్రిప్పికొట్టగల బలం భారతదేశానికి వుందని, బంగ్లాదేశ్ సమస్యపై చైనా తాజాగా చేసిన బెదిరింపుకు లొంగడం జరగదని కేంద్ర రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖ స్టేట్ మంత్రి శ్రీ పి. సి. సేఠీ నిన్న ఇక్కడ చెప్పారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని తక్షణం గుర్తించాలని పలువురు ప్రముఖులు సంఘాలు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి.

ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ విషయం చెప్పారు. భారతదేశం అప్రమత్తతతో వుంది. అందువల్ల బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ సైనిక ప్రభుత్వం జరుపుతున్న దుర్మార్గాలను బలపరుస్తున్న చైనా తాజా దురాక్రమణ బెదిరింపు దృష్ట్యా తన రక్షణ ప్రయత్నాలను ఎక్కువ చేయవలసిన అవసరంలేదని శ్రీ సేఠీ చెప్పారు.

ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, మిసిలీలు, మందుగుండు సామగ్రితోసహా సంప్రదాయక, అన్నిరకాల ఆయుధాల ఉత్పత్తికి సంబంధించినంతవరకు భారతదేశం పురోగామి దశలోనే వుందని శ్రీ సేఠీ వివరించారు.

బంగ్లాదేశ్ విమోచనపోరాటాలకు ఆయుధాలు మందుగుండు సామగ్రి భారతదేశం పంపిస్తున్నదని పాకిస్తాన్ చేసిన ఆరోపణను ఆయన ఖండించారు.

నీచమైన తన దుర్మార్గాలను కప్పిపుచ్చుకునేందుకే పాకిస్తాన్ ఈ రకమైన ప్రచారం చేస్తున్నదని శ్రీ సేఠీ అన్నారు.

బెంగుళూరు నగర కోపరేటివ్ బ్యాంకిచే 25 వేలు విరాళం

బెంగుళూరు, ఏప్రిల్ 19— బంగ్లాదేశ్ ప్రజల సహాయార్థం 25 వేల రూపాయలు విరాళంగా ఇవ్వడానికి బెంగుళూరు నగర కోపరేటివ్ బ్యాంకు నిన్న నిర్ణయించింది.

ఈ మొత్తాన్ని రాష్ట్ర గవర్నరు ద్వారా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి గాని, లేక ఏ ఇతర కేంద్ర సంస్థకుగాని అందజేస్తారు.

శ్రీ కీటింగ్ ప్రకటన: శ్రీ చటర్జీ హర్షం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— బంగ్లాదేశ్ సమస్యను గురించి అమెరికా రాయబారి శ్రీ రెస్నెల్ కీటింగ్ చేసిన ప్రకటన ధైర్యంతో కూడినదని, సరియైనదని మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. సి. చటర్జీ నిన్న ఇక్కడ వర్ణించారు.

తూర్పు పాకిస్తాన్‌లో జరుగుతున్న సంఘటనలు ఆ దేశ అంతర్గతగా వ్యవహరంగా పరిగణించరాదనీ అంతర్జాతీయ సమస్యగా చూడాలని శ్రీ కీటింగ్ ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

ఈ విషయంపై ధైర్యంగా మాట్లాడినందుకు ఆయన శ్రీ కీటింగ్‌ను అభినందించారు.

కర్నాటక జర్నలిస్టుల ఖండన

బెంగుళూరు, ఏప్రిల్ 19 —బంగ్లాదేశ్‌లో పత్రికా స్వాతంత్ర్యాన్ని అరికట్టనందుకు, పాకిస్తానీ సైనికాధికారులు జర్నలిస్టులపై జరిపిన అమానుషచర్యలను కర్నాటక జర్నలిస్టుల సంఘం నిన్న ఖండించింది.

బంగ్లాదేశ్ వీర ప్రజానీకానికి తమ హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తూ నిన్న ఒక పత్రికా ప్రకటన చేశారు.

బంగ్లాదేశ్‌కు పూర్తిమద్దతు ఇవ్వాలని వారు ప్రపంచంలోని దేశాలకు విజ్ఞప్తి చేశారు.

కాన్పూర్ సభ హర్షం

కాన్పూర్, ఏప్రిల్ 19— బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడడంపట్ల రాజకీయ పార్టీలు కార్మిక సంఘాలు, ప్రజా సంస్థలు సంయుక్తంగా నిన్న ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగసభలో తమ హర్షం వెలిబుచ్చాయి.

సూతనంగా ఏర్పడిన రిపబ్లిక్ ప్రజల పట్ల తమ సంపీభావాన్ని వ్యక్తం చేశారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని వెంటనే గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆ సభలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు. బంగ్లాదేశ్‌లో తక్షణం జోక్యం కలిగించుకునేటట్టు సమిష్టి పద్ధతి తీసుకరావాలని కూడా కేంద్రాన్ని కోరారు.

శ్రీ ఎస్.ఎం. బెనర్జీ, శ్రీమతి సుశీలా రోహట్గి, సర్దార్ ఇందర్‌సింగ్ (అందరూ పార్లమెంటు సభ్యులు) సభలో ప్రసంగించారు. పాకిస్తాన్ సైనిక ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఇవ్వడాన్ని వారు ఖండించారు.

"బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని తక్షణం గుర్తించాలి"

త్రివేంద్రం, ఏప్రిల్ 19— స్వతంత్ర బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని తక్షణం గుర్తించాలని మాజీ రక్షణ మంత్రి, పార్లమెంటు సభ్యుడు శ్రీ వి.కె. కృష్ణమీనన్ నిన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తూర్పు బెంగాల్‌లో అంతర్యుద్ధాన్ని అవధానికి బహ్యరాజ్య సమితిలోని వలసదేశాల విముక్తి కమిటీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయించాలని ఆయన కోరారు.

బంగ్లాదేశం ఏర్పడడం వాస్తవం. ఈ వాస్తవాన్ని మనం గుర్తించవలసివుందని ఇక్కడ ఆఫ్రో - ఆసియా సంపీభావ కమిటీ ఆధ్వర్యాన నిన్న ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

అంతకుముందు న్యాయమూర్తి శ్రీ వి. ఆర్.కృష్ణఅయ్యర్ సభను ప్రారంభిస్తూ వారి అంతరంగిక వ్యవహారమన్న పేరుతో బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ జరుపుతున్న నేరాలను క్షమించేయడానికి వీలులేదని చెప్పారు.

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ పి. ఎస్. శ్రీనివాసన్, మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. విశ్వనాథన్‌కూడా సభలో ప్రసంగించారు. శ్రీ ఎన్.వి. కృష్ణవారియర్ సభకు అధ్యక్షత వహించారు. బంగ్లాదేశ్‌తో దౌత్య సంబంధాలు పెట్టుకోవాలని కోరుతూ సభలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

పశ్చిమ బెంగాల్ ఆహార మంత్రి హర్షం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— విముక్తి పోరాటంజరుపుతున్న బంగ్లాదేశ్ ప్రజలలోచేతులు కలిసిన కలకత్తాలోని పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషనను చర్యవల్ల పశ్చిమ బెంగాల్ ఆహారశాఖమంత్రి శ్రీ కాశీకాంత మైత్రా నిన్న హర్షం వెలిబుచ్చారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం గుర్తించవలసిన సమయం ఆసన్నమైందని ఆయన చెప్పారు.

ఈ విషయంలో ఏమాత్రం ఆలస్యం జరిగినా పశ్చిమబెంగాల్‌లో పరిస్థితి క్షీణిస్తుందని ఆయన అన్నారు.

శ్రీ పి. సి. సుందర్ హర్షం

కలకత్తా, ఏప్రిల్ 19— బంగ్లాదేశ్ ప్రజల తరఫున నిలబడినందుకు పశ్చిమ బెంగాల్ పాత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. సి. సుందర్ శ్రీ హాన్సేన్ ఆలీని అభినందించారు.

కొత్త బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించాలని ఆయన కేంద్రప్రభుత్వాన్ని కోరారు.

పాకిస్తాన్ సైనిక కమాండర్ అరెస్టు

రాయ్‌గంజ్, పశ్చిమబెంగాల్, ఏప్రిల్ 19.

బంగ్లాదేశ్‌లోని దినాజ్‌పూర్ జిల్లా నుంచి భారతదేశంలోకి రావడానికి ప్రయత్నించిన పాకిస్తాన్ సైన్యానికి చెందిన పదాతిదళ కమాండర్‌ను గత 18వ తేదీన దీలర్సు బస్సు, జీపులో సహా అరెస్టుచేయడం జరిగింది. లక్ష రూపాయలకు పైగా విలువ చేసే పాకిస్తాని కరెన్సీ నోట్లు, బంగారు కడ్డీలు, ఆయుధాలు కూడా వారినుంచి స్వాధీనం చేసుకున్నట్టు అధికార వర్గాలు తెలియజేశాయి.

ముగ్గురు బెంగాలీ స్త్రీయిల్ల సహాయంతో శరణార్థిగా భారతదేశంలోనికి రావడానికి ప్రయత్నించానని ఆ కమాండర్ రాయ్‌గంజ్ పోలీసు ఎదుట చేసిన ప్రకటనలో అంగీకరించాడు.

త్రయిల్లలో ఒకరు వెలడించిన సమాచారం ఆధారంతో పోలీసులు ఆ అధికారిని వాహనాలను పట్టుకున్నారు.

త్రిపుర సరిహద్దు గ్రామంలో పాక్ సైనికుల దౌర్జన్య చర్యలు

అగర్తలా, ఏప్రిల్ 19— ఇక్కడికి దక్షిణంగా 40 కిలోమీటర్ల దూరంలో త్రిపుర సరిహద్దులో వున్న ఉత్తర కోదేశ గ్రామంలోకి పాకిస్తాని సైనికులు ప్రవేశించి, గ్రామస్థులను హింసించినట్టు ఆ గ్రామ అధ్యక్షుడు నిన్న దిషాల్‌గర్ పోలీసు సర్కిల్‌కు ఫిర్యాదు చేశాడు.

ఆ ఫిర్యాదుపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

కేరళ ముస్లిమ్‌లీగ్ ఖండన

కొచ్చిన్, ఏప్రిల్ 19— తూర్పు బెంగాల్‌లో పాకిస్తాన్ సైనికులు జరుపుతున్న మారణకాండ హత్యాకాండను ముస్లిమ్‌లీగ్ కేరళ రాష్ట్రకార్యవర్గం ఖండించింది. బంగ్లాదేశ్ పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని బలపరుస్తూ తీర్మానించింది

సమావేశానికి సయద్ అబ్దుల్ రహమాన్ బఫాకి తంగల్ అధ్యక్షత వహించారు.

శ్ర

బంగ్లాదేశ్ రిపబ్లిక్‌కు తాత్కాలిక రాజ్యాంగం

విమోచన పోరాటానికి, విముక్తి ప్రాంతాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యమివ్వాలని నిర్ణయం

అగర్తలా, ఏప్రిల్ 18—

బంగ్లాదేశ్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ ప్రభుత్వం తాత్కాలిక రాజ్యాంగాన్ని ఆమోదించింది. విమోచన పోరాటానికి అత్యధిక ప్రాధాన్యమివ్వడానికి ప్రధాని తాజుద్దీన్ అహమ్మద్ నాయకత్వానగల ప్రభుత్వానికి ఈ రాజ్యాంగం అధికారమిచ్చింది.

అయ నుంచి ఏకు పేజీలు వుండే ఈ రాజ్యాంగం బంగ్లాదేశ్‌కు అయిదు అంచెల పరిపాలనా వ్యవస్థను సూచించినట్టు బంగ్లాదేశ్ ప్రభుత్వం సన్నిహితవర్గాలవారు చెప్పారు.

పూర్వపు తూర్పు పాకిస్తాన్ అంతా బంగ్లాదేశ్ ప్రాంతమని రాజ్యాంగంలో పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ అంతటా అత్యయిక పరిస్థితి ప్రకటించడానికి, ప్రభుత్వానికి ఈ రాజ్యాంగం అధికార మిచ్చింది. రాజ్యాంగ పరిషత్తు ఏర్పడి, ఇది రాజ్యాంగం రూపొందించేవరకు రెగ్యులేషన్స్ జారీ చేయడానికి ప్రభుత్వానికి అధికార మిచ్చారు. ఈ రెగ్యులేషన్స్ శాసనాలుగా వుండగలవని పేర్కొన్నారు.

తాత్కాలిక రాజ్యాంగాన్ని గురించి ఒకటి రెండు రోజులలో లాంఛనంగా ప్రకటన జరగుతుందని ఆ వర్గాలు వెల్లడించాయి.

తాత్కాలిక రాజ్యాంగం ప్రభుత్వానికి ఈ క్రింది ఆదేశాలు పంపింది:

1. విమోచన పోరాటానికి అత్యధిక ప్రాధాన్యమివ్వాలి.

2. ప్రజల అవసరాలకు తగు జాగ్రత్త తీసుకోవాలి.

3. బంగ్లాదేశ్ ప్రజల ఆశలను నెరవేర్చడానికి విముక్తి ప్రాంతాల అభివృద్ధికి దిట్టమైన పథకాలను చేపట్టాలి.

అయిదు అంచెల పరిపాలనా వ్యవస్థకు తాత్కాలిక రాజ్యాంగం సూచించింది. కేంద్ర, మండల, జిల్లా, సబ్ డివిజనల్, బ్లాక్ స్థాయిలలో ప్రజాసహకార సంఘాలు పరిపాలనను నిర్వహిస్తాయి.

వారి అదేశాలకు లోబడి ఉద్యోగులు వ్యవహరించారు.

ప్రస్తుతం వున్న అవామీలీగ్ కమిటీలు వివిధ స్థాయిలలో సహకార సంఘాలను నిర్వహిస్తాయి.

"బంగ్లాదేశ్‌లో పోరాటం ఉధృతికి అవకాశం"

సోవియెట్ పత్రిక వ్యాఖ్య

మాస్కో, ఏప్రిల్ 18— తూర్పు బెంగాల్‌లో జరుగుతున్న స్వాతంత్ర్య పోరాటం మరింతఉధృతంకాగలదని ఒకసోవియెట్ పత్రిక వ్రాసింది.

"రెడ్‌స్టార్"అనే ప్రెంచిపత్రికఒకవ్యాసం వ్రాసింది. ఆ వ్యాసం నకలును ఆసన్న ప్రదేశం గల సోవియెట్ వారపత్రిక "కాదరి షోమ్" (విదేశాలలో జీవితం) ప్రచురించింది.

సోవియెట్ పత్రిక ఒక వాక్యాన్ని ఇలా ఉటంకించింది.

"ఢాకాలో ఘోర దురంతాలు జరిగిన అనంతరం పశ్చిమ పాకిస్తానీయులపట్ల తూర్పు బెంగాల్ ప్రజలు ఆగ్రహం ప్రదర్శించకుండా ఎలా వుంటారో అర్థం చేసుకోవడం కష్టం".

"అది అలావుండగా హింసాత్మక ధోరణి వ్యాపించే అవకాశం వుంది. స్వాతంత్ర్య పోరాటం ప్రేక్షుకూడా బలపడతాయి".

అసలు వ్యాసం రెండు వారాల క్రితమే వెలువడింది. అయితే, దానిని సోవియెట్ పత్రిక ప్రచురించడం దౌత్యవర్గాలలో ఆసక్తిని రేకెత్తించింది.

బంగ్లాదేశ్ అవతరించినట్లు వచ్చిన ప్రకటనను సోవియెట్ ప్రచార సాధనాలు గుర్తించలేదు. ఈ వ్యాసాన్ని ఎటువంటి వ్యాఖ్యానాలు లేకుండా ప్రకటించడం మాత్రాన సోవియెట్ విధానాన్ని సూచించినట్టు మాత్రం కాదు.

లేబర్ పార్టీ నాయకుని విమర్శ

లండన్, ఏప్రిల్ 18.-తూర్పుపాకిస్తాన్‌లో జరుగుతున్న హత్యాకాండను లేబర్ పార్టీ నాయకుడు లార్డ్ బ్రూక్ వే నేడు తీవ్రంగా విమర్శించాడు.

"హిట్లర్ తరువాత ప్రపంచంలో జరిగిన అత్యంత ఘోరమైన దాడి" అని విమర్శించాడు.

జాతీయ స్వాతంత్ర్యం, వలస విముక్తి పోరాటం వార్షికోత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ "కనీ వినీ ఎరుగనంతటి హత్యాకాండ జరుగుతున్నది; వియత్నాంలో జరుగుతున్న సంఘటనలను పోల్చిచూచినా భయంకరమైన సవే జరుగుతున్నాయి" అని లార్డ్ బ్రూక్ వే అన్నాడు.

ఢాకా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రకటన

తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం మారే వరకు తాను ఢాకా తిరిగి వెళ్ళకూడదని ఢాకా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ అబూ సయ్యద్ చౌధురి నేడు ప్రకటించారు.

ఆయన ఢాకా హైకోర్టుకు సీనియర్ న్యాయమూర్తి కూడా.

"డైలీ టెలిగ్రాఫ్"పత్రికకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆయన ఇలా అన్నారు:

"ప్రభుత్వం ఉత్తర్వులను కొట్టివేయడానికి

ముజిబుర్ రహమాన్‌ను అరెస్టు చేశారట

టోక్యో, ఏప్రిల్ 18— తూర్పుపాకిస్తాన్ నాయకుడు ముజిబుర్ రహమాన్‌ను పాకిస్తాన్ అధికారులు అరెస్టుచేశారని, పాక్ న్యాయస్థానంలో ఆయన విచారణ జరగవచ్చునని జపాన్‌లోని పాకిస్తాన్ రాయబారి శ్రీ ఎ. ఎం. హుస్సేన్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

"మైనిచి షిమ్‌బున్" ప్రధాన సంపాదకునికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాలు చెప్పారు. అయితే, ముజిబుర్ రహమాన్ ప్రస్తుతం ఎక్కడ వున్నది ఆయన చెప్పలేదు.

తూర్పు పాకిస్తాన్ సందర్శించడానికి విదేశ విలేకరులను అనుమతించాలని ఆ పత్రిక సంపాదకుడు సూచించగా, అక్కడి మామూలు పరిస్థితి నెలకొన్న వెంటనే విదేశ పత్రికా విలేకరులను అనుమతింపగలమని ఆయన బదులుచెప్పారు.

తూర్పు పాకిస్తాన్ పరిస్థితిపై తమ ప్రభుత్వం ప్రకటనలను తెలియజేయడానికి జపాన్ విదేశాంగ శాఖ ఉద్యోగులను పాక్ రాయబారి పెక్కుసార్లు కలుసుకున్నారు.

తూర్పు పాకిస్తాన్ పరిణామాలపై జపాన్ ప్రభుత్వంగాని, అధికారులు గాని ఇప్పటి వరకు అధికార రీత్యా ఎట్టి వ్యాఖ్య చేయలేదు.

అయితే ఒక జపానీస్ పత్రిక తన సంపాదకీయంలో పాకిస్తాన్ విషయంలో ఇండియా జోక్యం చేసుకొంటున్నదన్న ఆరోపణలను తిరస్కరించింది.

కరాచీ రేవువద్ద 'వింత' నౌకలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18— ఈ నెలారంభం నుంచి కరాచీ నౌకాశ్రయానికి వింత నౌకలు వస్తున్నాయి.

పాకిస్తానీ డైమ్స్ పత్రిక వాణిజ్య విలేకరి సమాచారం ప్రకారం అ మూడు నౌకలు (మెహాన్, మెస్సింకి ఆర్మేనియా బ్రిటిష్ స్పెండర్) ఇటీవల కరాచీరేవులో లంగరులో వున్నాయి. అయితే ఆనౌకలు ఎక్కడినుంచి వచ్చాయో, ఎక్కడికి వెడతాయో రేవు అధికారులు ప్రకటించలేదు.

వాణిజ్య నౌకల విషయంలో సరైన సమాచారం పాకిస్తాన్ పత్రికలలో వస్తూనే ఉంది.

కుష్టియా జిల్లాలో గృహ దహనాలు

పాకిస్తానీ సేనల కిరాతక చర్య

కృష్ణానగర్, ఏప్రిల్ 18— కడచిన శుక్రవారం రాత్రి పాకిస్తానీ సైనికులు కుష్టియా జిల్లాలో సరిహద్దులకు అనుకొని వున్న అయిదు గ్రామాలలోని సుమారు మూడువేల ఇళ్ళకు నిప్పుపెట్టినట్టు దాస్‌పూర్‌కు వస్తున్న కాందిశీకులు ఇచ్చిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఆ ఇళ్ళను జనం వదలి వేశారు.

తొలుత ఆ గ్రామప్రజలు సామాన్య సంతతిని వదలి పారిపోయారు.

పాకిస్తానీ సేనలు కుష్టియా పట్టణంలో వివక్షణా రహితంగా లూటీ చేసినట్టు ఒక ప్రత్యక్ష సాక్షివల్ల తెలుస్తున్నది.

పశ్చిమ దినాజ్‌పూర్ జిల్లాకు లక్షమంది కాందిశీకుల రాక

హిలి, ఏప్రిల్ 18— దినాజ్‌పూర్ జిల్లాలోని పెక్కు ప్రధాన ప్రాంతాలను పాకిస్తాన్ సైన్యం ఆక్రమించుకొనడంలో లక్షమందికి పైగా కాందిశీకులు పశ్చిమ బెంగాల్‌లోని పశ్చిమ దినాజ్‌పూర్ జిల్లాలో ప్రవేశించారు.

భారత సరిహద్దులోని అఖరి రైల్వేస్టేషన్ రాధికాపూర్‌వద్ద 50 వేల మందికిపైగా కాందిశీకులు భారత భూభాగంలో ప్రవేశించినట్టు అధికార వార్తలు తెలియచేస్తున్నవి.

పశ్చిమ బెంగాల్‌లోని సబ్ డివిజనల్ కేంద్రాలు మొరాగాటి, న్యూఇస్లామ్‌పూర్‌ల వద్ద కూడా పెద్ద సంఖ్యలో కాందిశీకులు భారత భూభాగంలోకి ప్రవేశించారు.

ఇస్లామ్‌పూర్, బాలర్‌ఘాట్ పట్టణాలలోని ప్రభుత్వ భవనాలన్నీ కాందిశీకులతో నిండిపోయాయి. పెక్కు ప్రాంతాలలో కాందిశీక శిబిరాలను కూడా ఏర్పాటు చేశారు.

గత రాత్రి పత్రికలవారు సందర్శించి నప్పుడు హిలి పట్టణం నిర్మానుష్యంగా కనవచ్చింది. పట్టణంలో పురుషులు మాత్రమే వున్నారు. మహిళలు, పిల్లలు భారత భూభాగంలోకి తరలివచ్చారు.

కాందిశీకులలో 12 మంది క్షతగాత్రులు. వీరిలో బుల్లెట్ దెబ్బలు తిన్నవారు కూడా వున్నారు.

సర్సహూర్ సమితి అధ్యక్షునిపై ఆర్సన్ కేసు

కొట్టివేత

హైదరాబాద్, ఏప్రిల్ 19— తెలంగాణా ఆందోళన కొనసాగిన కాలంలో జరిగిన ఒక దహనకాండతో సంబంధం వున్నదని ఆరోపిస్తూ మెదక్ జిల్లా సర్సహూర్ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పరిశూరారెడ్డిపై పెట్టిన కేసును మెదక్ అడిషనల్ సెషన్స్ జడ్జి నిన్న విచారించి శ్రీ రెడ్డిని విడుదల చేశారు.

పోలీసులు సరియైన సాక్షులను హాజరు పరచలేదన్న అభిప్రాయాన్ని అడిషనల్ సెషన్సు జడ్జి వ్యక్తంచేశారు.

జాంబియా రక్షణ మంత్రి శ్రీ ఏ. జి. జూలూ మొన్న ఢిల్లీలో ప్రధాని ఇందిరా గాంధితో సంప్రతింపులు జరిపినప్పటి దృశ్యం

త్రిపురకు 50 వేల మంది కాందీశీకుల ఆగమనం

అగర్తలా, ఏప్రిల్ 19— బంగ్లాదేశ్ నుంచి త్రిపురలోకి ఇప్పటికి 50వేల మందికి పైగా కాందిశీకులు వచ్చినట్టు అధికారవర్గాలవారు చెప్పారు.

త్రిపురకు వచ్చిన కాందిశీకులలో అన్ని తరగతులు ప్రజలు వున్నారు.

వారిలో పౌర ఉద్యోగులు, యూనివర్శిటీల వైస్ ఛాన్సలర్లు, ఉపాధ్యాయులు, పోలీసు ఉద్యోగులు, రైతులు, కూలీలు కూడా వున్నారు.

ప్రభుత్వం ఏర్పాటుచేసిన శిబిరాలలో 12 వేల మంది కాందిశీకులు వున్నారు. మిగిలిన వారు తమ బంధువుల ఇళ్ళవద్ద ఇతరత్రా వున్నారు.

త్రిపుర ప్రభుత్వం మొత్తం 22 శిబిరాలు ఏర్పాటుచేస్తున్నది. వాటిలో 13 అగర్తలాలో వున్నాయి.

అస్సాంకు 14 వేల మంది కాందిశీకుల రాక

బంగ్లాదేశ్ నుంచి అస్సాంలోకి ఇప్పటికి 14 వేల మంది కాందిశీకులు వచ్చినట్టు అధికారవర్గాలవారు చెప్పారు.

నాడియా జిల్లాకు 50,000 మంది శరణార్థులు

తూర్పు బెంగాల్‌నుంచి రాక

కిషన్‌గంజ్, ఏప్రిల్ 19— వేలాది శరణార్థులు తూర్పు బెంగాల్‌నుంచి ఇండియాకు వస్తున్నారు.

పశ్చిమ దినాజ్‌పూర్ సరిహద్దుప్రాంతంలో ఇప్పటికప్పుడే 10,000 మంది శరణార్థులు వచ్చారు.

ఠాకూర్‌గోన్ పాకిస్తాన్ సైన్యం హస్తగతమయిన తరువాత ఆ ప్రాంతం ప్రజలు ఇండియాకు వచ్చారు.

పాకిస్తాన్ సైనికులు నిరాయుధులైన ప్రజలను మోకుమ్మడిగా హత్యచేస్తున్నారని శరణార్థులు తెలిపారు, పాకిస్తాన్ సైనికులు పెద్దఎత్తున లూటీలు, గృహదహనాలు, మాన

ఎస్. ఎస్. పి. శాసనసభ్యులు

కొత్త కాంగ్రెసులో సలుగురి ప్రవేశం

అలహాబాద్, ఏప్రిల్ 19— ఉత్తర ప్రదేశ్‌లోని నలుగురు ఎస్. ఎస్. పి. శాసన సభ్యులు; అలహాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన ఇద్దరు అల్డర్‌మెన్, మరి కొంతమంది స్థానిక నాయకులు, పలువురు కార్యకర్తలు నిన్న కొత్త కాంగ్రెసులో చేరారు.

ప్రయాగసమితి హాలులో జరిగిన రాజకీయ మహాసభలో వీరు కొత్తకాంగ్రెసులో చేరారు.

శ్రీ రాజ్‌నారాయణ్, శ్రీ రామ్‌సేవక్ యాదవ్ నాయకత్వానికి వ్యతిరేకంగా వీరు ఎస్. ఎస్. పి. నుంచి నిష్క్రమించినట్టు తెలుస్తున్నది.

"కలకత్తా వీధులకు ప్రాకిన బంగ్లా రక్తం"

శ్రీమతి హూస్సేన్‌అలీ ప్రకటన

కలకత్తా, ఏప్రిల్ 19— నిన్న కలకత్తాలోని పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషనరు కార్యాలయం భవనంపై తన భర్త డిప్యూటీ హైకమిషనర్ శ్రీ హూస్సేన్ అలీ పాక్ జెండాను దించి, బంగ్లాదేశ్ జెండాను ఎగురవేస్తుండగా "మా ప్రజల రక్తం కలకత్తా వీధులపరకు ప్రవహించిందా"ని శ్రీమతి అలీ అన్నారు.

ఇప్పుడు తాను తిరుగుబాటు రక్తిగా మారానని ఆమె ప్రకటించారు.

దేశంలో సాంస్కృతిక పునర్వికాసం

భారతీయ విద్యాభవన్‌చే కోటి రూపాయల నిధి సేకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19—ఇండియాలో సాంస్కృతిక పునర్వికాసోద్యమం సాగించే కృషిలో డాక్టర్ కె.ఎమ్. మున్షి సందేశాన్ని ప్రచారంచేస్తూ వ్యాపింపజేసే నిమిత్తం భారతీయ విద్యాభవన్ కోటి రూపాయల నిధిని సేకరిస్తున్నది.

శ్రీమతి వైజయంతీమాల నృత్య ప్రదర్శన సందర్భంలో విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ విషయాన్ని ప్రకటించారు.

కేంద్రాలను నెలకొల్పడం, డాక్టర్ మున్షీ ప్రారంభించిన పుస్తక ప్రచురణలను కొనసాగించడంతోసహా భారతీయ విద్యాభవన్ పెక్కు కార్యక్రమాలను ప్రారంభించిందని అన్నాడు.

భారతీయ విద్యాభవన్ కేంద్రం సహయార్థం నృత్య ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

సభకు ముఖ్యమంత్రి అధ్యక్షత వహిస్తూ శ్రీమతి వైజయంతిమాల నృత్యాన్ని కొనియాడారు.

ప్రముఖ వ్యాపారస్థుడు శ్రీ ఉత్తమ చంద్ విద్యాభవన్ కేంద్రానికి లక్ష 40 వేల విరాళం ప్రకటించారు.

నిక్సన్‌కు రిపబ్లికన్ పార్టీ సభ్యుని సవాలు

ఇండో-చైనా యుద్ధానికి స్వస్తి చెప్పకపోతే ప్రెసిడెంట్ ఎన్నికలలో పోటీ చేస్తానని

వాషింగ్టన్, ఏప్రిల్ 19— ఇండో-చైనాలో పౌరులను వివక్షణా రహితంగా చంపే కార్యక్రమాన్ని ఆపలేకపోతే వచ్చే సంవత్సరం ప్రెసిడెంట్ ఎన్నికలలో తాను నిక్సన్‌తో పోటీ చేయగలనని రిపబ్లికన్ కాంగ్రెస్ సభ్యుడు ఒకరు సవాల్ విసిరారు.

లావోస్‌లోని పేలాది గ్రామాలు అమెరికన్ విమానదాడులలో నాశనమైపోతున్నాయని కాలిఫోర్నియాకు చెందిన వాల్ పెర్లాస్కీ చెప్పారు.

లూనోఖోడ్‌చే ఒక క్రేటర్ పరిశీలన

మాస్కో, ఏప్రిల్ 19— సోవియెట్ స్వయంచోదిత చంద్రశకటం రెండు రోజుల నుంచి పేరు తెలియని ఒక క్రేటర్‌వద్ద పరిశోధన కార్యక్రమం కొనసాగిస్తున్నది.

ఈ క్రేటర్‌వద్ద లూనోఖోడ్ దీపం పెట్టి పల్లాలను, పంపులను అడుగు భాగాన్ని పరిశీలిస్తున్నదని రోదసీ సమాచార కేంద్రం నుంచి ఒక విలేకరి తెలిపినట్టు టాస్ వెల్లడించింది.

క్రేటర్ అడుగుభాగం, ఎటవాలు ప్రదేశాలు పెద్దపెద్ద బండలు వున్నాయి. ఈ బండలపై ధూళి నిండివున్నది. రాళ్ళన్నీ ధూళితో కప్పబడి చంద్రోపరితలం ఇంతకు ముందే బ్రహ్మాండమైన తుపాను వీచిందేమో అన్నట్టు కనబడుతున్నదని టాస్ వర్ణించింది

టెస్ట్ బౌలర్ బేడికి పుత్ర జననం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18—భారతీయ టెస్ట్ స్పిన్ బౌలర్ భగవత్‌సింగ్ బేడికి నేడు కుమారుడు కలిగాడు.

శ్రీ బేడి సతీమణి శ్రీమతి గ్లెన్‌బేడి నేడు న్యూఢిల్లీలోని ఆసుపత్రిలో ప్రసవించింది.

శ్రీ బేడి ఆస్ట్రేలియాకు చెందిన గ్లెన్‌ను తన 1969 లో అమృత్‌సర్‌లో వివాహమాడారు

రైల్వేలలో పరిశోధనకు మూడు కోట్లు

1971-72 లో ఖర్చు చేయనున్నట్టు శ్రీ కె. హనుమంతయ్య ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— 1971-72 లో పరిశోధనకు రైల్వేలు మూడు కోట్ల రూపాయల మేరకు ఖర్చుచేయనున్నట్టు కేంద్ర మంత్రి శ్రీ కె. హనుమంతయ్య నేడిక్కడ చెప్పారు.

ఇంకా ఎక్కువ నిధులు అవసరమైన పక్షంలో వాటికోసం పోరాడగలనని, తనకు కావలసినది ఫలితాలని ఆయన అన్నారు. 1969లో పరిశోధన కార్యక్రమాలకు 34 లక్షలు మాత్రమే ఖర్చు చేసినట్టు ఆయన తెలియజేశారు.

రైల్వే పరిశోధన కేంద్ర సంస్థ 11 వ సమావేశాన్ని ప్రారంభిస్తూ పరిశోధన ఫలితాలను అప్పుడప్పుడు అందజేయాలని సూచించారు.

చక్రాలు, రైళ్ల తగినంతగా సరఫరా చేయకపోవడాన్ని గురించి ప్రస్తావిస్తూ వాటి ఉత్పత్తికి స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థను నెలకొల్పాలని, దేశంలో ఇంజనీర్లకు, సాంకేతిక నిపుణులకు ఉద్యోగాలు కల్పించాలని శ్రీ హనుమంతయ్య చెప్పారు.

వైజాగ్ రాష్ట్రంలో 26 వ తేదీన ప్రారంభంకానున్న ఎస్.ఎస్.ఎల్.సి పరీక్షకు 35 వేల మంది బాలికలతో సహా మొత్తం 123 వేల మంది అభ్యర్థులు హాజరౌతున్నట్టు బెంగుళూరు వార్త.

గ్రామీణ విద్యుదీకరణకు 70 కోట్లు మంజూరు

180 వేల పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయనున్నట్టు కేంద్రమంత్రి కె.ఎల్.రావు వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— దేశంలో 9500 గ్రామాల విద్యుదీకరణకు, 180 వేల పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి సరఫరాకు 70 కోట్లు ఖర్చు కాగల 108 పథకాలను గ్రామీణ విద్యుదీకరణ సంస్థ మంజూరు చేసింది.

పంపులు తయారుచేసే వ్యాపారుల అఖిల భారత సంస్థ 18 వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ డాక్టర్ కె. ఎల్. రావు ఈ విషయం వెల్లడించారు.

పంపుల నాణ్యతను పెంచడంలో వ్యాపారులు తోడ్పడే నిమిత్తం పంపు పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని డాక్టర్ రావు సూచించారు.

అద్దె-కొనుగోలు పద్ధతిలో పంపులకు పంపులు అందజేసే పథకాన్ని ప్రవేశపెట్టాలని ఆయన సభ్యులకు సలహా యిచ్చారు.

నాణ్యత పెంపొందించవలసిన అవశ్యకతను గురించి ప్రస్తావిస్తూ నాణ్యత పెంపదం ద్వారా ఇతర దేశాలలో మార్కెట్టు సంపాదించవచ్చునని ఆయన అన్నారు.

పంపుల తయారీకి సైతపద్ధ ప్రభుత్వ రంగంలో ఒక ఫ్యాక్టరీ నెలకొల్పడంపై ఆందోళన చెందవలసిన అవసరం లేదని డాక్టర్ రావు చెప్పారు. ఈ ఫ్యాక్టరీలో ప్రస్తుతం అంత లక్ష్యం కాని పంపుసెట్లను తయారు చేయనున్నట్టు ఆయన తెలియచేశారు.

పంపుల తయారీ పరిశ్రమ అభివృద్ధి చెందడానికగల అవకాశాలను గురించి ప్రస్తావిస్తూ గ్రామీణ విద్యుదీకరణ శీఘ్రగతిని అభివృద్ధి చెందడంవల్ల వచ్చేప్రణాళికా కాలంలో మరి 33 లక్షల పంపుసెట్లకు విద్యుద్శక్తి సరఫరా చేయగలదని ఆయన అన్నారు.

వ్యవసాయంలో ఆధునిక, సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టడాన్ని గురించి ప్రస్తావిస్తూ గ్రామీణ ప్రాంతాలలో యంత్రాల మరమత్తుకు అవకాశాలు కల్పించే విధానాన్ని ఎరికలించవలసిన డాక్టర్ రావు సూచించారు.

(1 వ పేజీ తరువాయి)

చిన ఉద్యోగులు ఏనలనుంచి పైదాలుగా దానికి నిరాకరించినటయితే కాంటియుతంగా నికెటింగ్ జరపాలని కార్యాచరణ సమితి కోరుతున్నట్టు ఆయన చెప్పారు.

సంయుక్త కార్యాచరణ సమితి ఆమరణదీక్ష ఆదేశించేవరకు ప్రతిరోజు ప్రదర్శనలు జరపాలని ఆదేశించినట్టు శ్రీ రామకృష్ణారావు పేర్కొన్నారు.

23 వ తేదీన ముఖ్యమంత్రితో సహా మిగిలిన మంత్రుల నివాసస్థానాలవద్ద కూడా ప్రదర్శనలు జరపడానికి నిశ్చయించారట.

ఉద్యోగులను అరెస్టు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించినట్లయితే అరెస్టుకాదగిన సైతం వెనుదీయకలవని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

ఎస్.డి.ఎ. లు తలపెట్టిన ఈ ఉద్యమం అనంతరం నైతికతను దృష్టిలో పెట్టుకుని పొందడం ఒకటి. వివరాలను త్వరలో ప్రకటించనున్నట్లు ఆయన చెప్పారు.

ఎటువంటి పలుకుబడులు, పత్రికలు లేకుండాకనుక ప్రభుత్వంపట్ల ఫూర్తిగా వమాలుచేసినట్లయితే ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా వుందేదికాదని, ఇంతవరకు 50 కోట్ల రూపాయల పన్నులు బకాయిలుగా వున్నవని ఆయన విమర్శించారు.

పాలస్తీనాలో నర్తకులపై అత్యాచారం

గూండాల దుర్మార్గపు పోలీసులను గాయాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, ఏప్రిల్ 19— పాల్వంచలో నిన్న రాత్రి ఒక ఫంక్షన్ జరిగింది. ఆ సభ ప్రారంభానికి ముందు ఒక నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయగా అక్కడ జరిగిన గందరగోళాన్ని అణచివేయడానికి పోలీసులు చెట్టుగా వారిపై అల్లరి మూకలు రాళ్ళు విసరగా అయిదుగురు పోలీసులు, ఒక సబ్ ఇన్‌స్పెక్టరు గాయాలు తగిలాయి.

కొందరు గూండాలు స్టేజీపైకి వెళ్ళి అక్కడ వున్న ఒక నర్తకిపై అత్యాచారం చేశారు. పోలీసులు లాఠీఛార్జి చేశారు. ఇద్దరు గూండాలకు కూడా దెబ్బలు తగిలాయి.

గాయపడిన వారిలోనూ అల్లరిని అరెస్టు చేశారు. మిగిలిన వారు కొత్తగూడెం పెట్రోల్ ఎలక్ట్రిక్ కార్మిక సంఘంకార్యాలయానికి పారిపోయారు.

పోలీసులు శాంతి రిజర్వ్‌చేసి పర్యవేక్షిస్తున్నారు.

శ్రీ వై. సి. రంగారెడ్డి ఎన్నికపై రిట్

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టివేత

హైదరాబాద్, ఏప్రిల్ 19— ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి జనసంఘం తరఫున ఎన్నిక అయిన శ్రీ వై. సి. రంగారెడ్డి ఎన్నికను సవాలు చేస్తూ దాఖలు చేసిన ఎన్నిక దరఖాస్తును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు కొట్టివేసింది.

పోటీ చేసిన వారిలో ఓడిపోయిన శ్రీ ఎస్. జనార్దనరెడ్డి తన బాబాలో ఎన్నికల లేక నాడికి సవాలుచేయడానికి అర్హతలేని వారి పేర్లను సంపాదించి శ్రీ రంగారెడ్డి గెలుపొందరాని పేర్కొన్నారు.

అటువంటి పేర్లను మినహాయించివుంటే ఎన్నికను ప్రకటించడానికి వీలుకలేదని వాదించారు.

ఎస్. జి. ఓ. లు సమ్మె చేస్తున్న పిస్తోలిట్ కాలేజీలను రాజీనామా తరువాత చేస్తుదానికి కారణం నిలుపుదల చేశారు.

పాకిస్తాన్ చర్యలకు ముస్లిం దేశాల మద్దతు

తూర్పు బెంగాల్ సమస్యపై

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— పాకిస్తాన్ సమైక్యతను, ప్రాదేశిక సమగ్రతను రక్షించుకొనడంలో జరుపుతున్న పోరాటాన్ని ప్రకటించడానికి అనేక ఇస్లామిక్ దేశాలు తమ సంసిద్ధతను వ్యక్తపరచినట్టు తెలుస్తున్నదని పాకిస్తాన్ విదేశాంగ శాఖ వెల్లడించింది.

ఇంతకు సంబంధించి ముస్లిం దేశాల నుంచి అధినేతలు, అధినేతల సందేశాలు అందినట్టు తెలియచేసిన పాకిస్తాన్ ప్రకటించింది.

టర్కీ వైఖరి

పాకిస్తాన్‌లో ప్రస్తుత పరిస్థితి పూర్తిగా దాని అంతర్గత వ్యవహారమని, ఎవరి జోక్యం లేకుండా సమస్యలు వారే పరిష్కరించుకోవాలని టర్కీ విదేశాంగ మంత్రి పంపిన సందేశాన్ని రేడియో పాకిస్తాన్ ప్రకటించింది.

బెంగాల్ అల్లర్లలో ముగ్గురి దుర్మరణం

కలకత్తా, ఏప్రిల్ 19— 24 పరగణాలు జిల్లాలో కనిపించిన రెండు రోజులలో జరిగిన హింసాత్మక సంఘటనలలో ముగ్గురు మరణించినట్టు పోలీసులు తెలియజేశారు.

వేసుమోనిని తాకిగా చెప్పబడుతున్న దులాల్ బంధ్రదాస్ అనే యువకుడు ఆదమ్‌పూర్ వద్ద పోలీసులపై బాంబులదాడి జరపగా ఎదురుకాల్పులలో మరణించినట్టు, ఆ సంఘటనలో ఇద్దరు పోలీసులు గాయపడినట్టు తెలుస్తున్నది.

చౌదాంగ్ పట్టణం తిరిగి విమోచనదళాల కైవసం

అఖౌరా రైల్వే కూడలివద్ద పాక్ సేనలపై ఎదురుదాడి

కృష్ణినగర్, ఏప్రిల్ 18—

తీవ్రమైన పోరాటం తరువాత కుష్టియా జిల్లాలోని చౌదాంగ్ పట్టణం తిరిగి బంగ్లాదేశ్ విమోచన దళాల కైవసమైనట్టు నేటి రాత్రి ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

చౌదాంగ్‌నుంచి పాకిస్తాన్ సేనలు ఉపసంహరించుకొన్నవని, చౌదాంగ్-మెహర్‌పూర్ రోడ్డులో విమోచనసైన్యం ప్రేల్చివేసిన వంతెనవద్ద విమోచనదళాలకు, పాకిస్తాన్ సేనలకు మధ్య సంకులసమరం జరుగుతున్నదని వార్తలొచ్చాయి.

భారత సరిహద్దుకు అరు కిలోమీటర్ల దూరంలోవున్న అంఝుపివద్ద కూడా పాక్ సేనలకు విమోచన సైన్యం తీవ్ర ప్రతిఘటన ఇస్తున్నట్టు తెలుస్తున్నది.

మెహర్‌పూర్ పట్టణంపై విమాన దాడులు

మెహర్‌పూర్ పట్టణంపై పాకిస్తాన్ జెట్ విమానాలు పెద్ద ఎత్తున దాడులు జరిపాయి

పాకిస్తాన్ సైన్యం 60 శకటాలతో మెహర్‌పూర్ పట్టణంలోకి ప్రవేశించినట్టు, పట్టణానికి వెడుతూ మార్గంలోని గ్రామాలను తగులబెట్టినట్టు వార్తలు అందాయి.

మెహర్‌పూర్‌పై పాకిస్తాన్ విమానాలు బాంబులు వేయడంతో రత్నపూర్, వారిపూర్, గోపీనాథపూర్, ముజిబ్‌నగర్ ప్రజలు తమ ఇళ్ళు విడిచి ఇండియావైపుగా వెడుతున్నారు.

భారత సరిహద్దు సమీపంలో పోరాటం

భారత సరిహద్దుకు ఏడు మైళ్ళదూరంలో విమోచన దళాలు, పాకిస్తాన్ సైన్యానికి మధ్య భీషణ సమరం జరుగుతున్నది. తుపాకి కాల్పులు కృష్ణినగర్-కరింపూర్ రోడ్డుకు వినవస్తున్నాయి.

పాక్ సేనలకు విశేష నష్టం

అఖౌరా రైల్వే-రోడ్డు కూడలి వద్ద పాకిస్తాన్ సైన్యానికి విమోచనదళాలకుమధ్య భీషణ సమరం జరిగింది.

ఈ పోరాటంలో దాదాపు వందమంది పాక్ సైనికులు మరణించడమో, తీవ్రంగా గాయపడడమో జరిగినట్టు తొలి అంచనాల వల్ల తెలుస్తున్నది.

సిల్హెట్ రోడ్డుపై అఖౌరాకు 3.2 కిలోమీటర్ల దూరంలో వున్న అగామ్ నగర్ వద్ద విమోచన దళాలు జరిపిన ఎదురుదాడిలో పశ్చిమ పాకిస్తాన్ సైనిక పటాలం మొత్తంగా తుడిచిపెట్టుకొనిపోయినట్టు తాజా వార్తలు తెలుపుతున్నాయి.

అఖౌరా రైల్వే కూడలిని నిన్న ఆక్రమించుకొన్న పాకిస్తాన్ సేనలు నేటి ఉదయం పది గంటలకు హౌరా నదిని దాటి పట్టణానికి చేరాయి.

వారు ఆ పట్టణంలో ప్రవేశించగానే మరతుపాకులతో కాల్పులు జరిపి, ఇళ్ళను తగులబెట్టడం ప్రారంభించారు.

పౌరులు, రైల్వే సిబ్బంది ఆ ప్రాంతం వదిలి వెళ్ళారు. విమోచన సైన్యం సిల్హెట్ జిల్లాలోని సిస్టాంజ్ వెళ్ళింది.

వాయవ్యరంగంలోని ఠాకూర్‌గాన్ పట్టణాన్ని స్వాధీనంచేసుకొనడానికి పాక్ సేనలు చేసిన ప్రయత్నాన్ని విమోచనదళాలు వమ్ము చేశాయి.

బాగ్రా పట్టణం దిశగా పాక్ సేనల పురోగమనం

హిలి, ఏప్రిల్ 18— దినాజ్‌పూర్ జిల్లాలోని ఠాకూర్‌గాన్, పుల్వారి పట్టణాలను స్వాధీనం చేసుకొన్న తరువాత పాకిస్తాన్ సైన్యం ఇప్పుడు బోగ్రాను స్వాధీనం చేసుకొనడానికి సమాయత్తమౌతున్నదని రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైన అవామీలీగ్ సభ్యుడు ముజిబుర్ రహమాన్ సర్కార్ చెప్పాడు.

బంగ్లాదేశ్ సేనల అధీనంలో వున్న జిల్లా కేంద్రాలలో బోగ్రా ఒకటి.

భారత సరిహద్దులలో భారత సైన్యం సంబలాన్ని కనిపెట్టడానికి ఠాకూర్‌గాన్ పట్టణాన్ని పాకిస్తాన్ సేనలు స్వాధీనం చేసుకొన్నాయని ఆయన అన్నాడు. ఆ పట్టణం భారత సరిహద్దు పట్టణం ఇస్లామ్‌పూర్‌కు 45 కిలోమీటర్ల దూరంలో వుంది.

పాకిస్తాన్ సేనల పురోగమనాన్ని అరికట్టడానికి బంగ్లాదేశ్ విమోచనసేనలు హిలికి 15 కిలోమీటర్ల దూరంలోవున్న చరోహిల్‌లో ప్రవేశించినట్టు శ్రీ సర్కార్ చెప్పారు. బాగ్రాజిల్లాలోని గ్రామీణ ప్రాంతాల విమోచన సేనల అధీనంలో కలవని ఆయన అన్నాడు.

జిల్లా ప్రధాన కార్యాలయం, సబ్ డివిజనల్ పట్టణాలు పాక్‌సేనల స్వాధీనం కావడంతో పరిపాలన నిర్వహణకు విమోచన సేనలు కొత్త కేంద్రాలను ఏర్పాటుచేసుకొంటున్నట్టు శ్రీ సర్కార్ చెప్పారు.

దినాజ్‌పూర్ జిల్లా కొత్త కేంద్ర కార్యాలయాన్ని భారత సరిహద్దుకు పది కిలోమీటర్ల దూరంలో గల బీవర్‌వద్ద నెలకొల్పినట్టు శ్రీ సర్కార్ చెప్పారు.

రుమేనియా సాంస్కృతిక బృందం బొంబాయి రాక

బొంబాయి, ఏప్రిల్ 19 — భారత ప్రభుత్వం ఆహ్వానంపై ఇండియాలో వర్యటిస్తున్న రుమేనియా సాంస్కృతిక బృందం నిన్న న్యూఢిల్లీ నుంచి ఇక్కడికి వచ్చింది.

ఏప్రిల్ 19, 20, 21 తేదీలలో ఈ బృందం రుమేనియా జాతీయ సంగీతం, నాట్య ప్రదర్శనలు ఇస్తుంది.

పాకిస్తాన్‌కు చైనా మద్దతు

యాహ్యాఖాన్‌కు మావో సేటుంగ్ హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18— పాకిస్తాన్‌లో ప్రస్తుతం ఏర్పడిన సంక్షోభంలో ప్రెసిడెంటు యాహ్యాఖాన్‌కు తమ పూర్తి మద్దతు వుండగలదని హామీనిస్తూ మావో సేటుంగ్ ఒక వర్తమానం పంపినట్టు అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

పాకిస్తాన్ సైన్యానికి అధునిక ఆయుధాలు సమకూర్చగలమనికూడా మావో చెప్పినట్టు ఈ వర్గాలు వెల్లడించాయి.

బంగ్లాదేశ్‌లో స్వాతంత్ర్యోద్యమం ఉధృతం కావడంతో దాన్ని అణచి వేయడానికి పాకిస్తాన్ సైన్యం విపరీతంగా ఆయుధ సామగ్రిని వినియోగించినదని, ఇప్పుడు సామగ్రికొరత ఏర్పడినదని తెలియవచ్చింది.

తూర్పుబెంగాల్‌లో ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ విధానాలను బలపరుస్తూ చైనా ప్రధాని చౌఎన్‌లై లేఖ ఒక ప్రకటన చేశారు.

బంగ్లాదేశ్‌లో మార్చి 25వ తేదీనాటి శాసనాలు అమలు

కలకత్తా, ఏప్రిల్ 18— బంగ్లాదేశ్ ప్రభుత్వం ఏర్పడినందువల్ల కలిగిన మార్పులు మినహా బంగ్లాదేశ్‌లో మార్చి 25 వ తేదీన అమలులోవున్న శాసనాలే అమలులో వుంటాయని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రెసిడెంట్ సయ్యద్ నజ్రుల్ ఇస్లాం నేడు ఉత్తర్వు జారీ చేసినట్టు సరిహద్దుల అవతలనుంచి ఇక్కడకు అందిన వర్తమానం వల్ల తెలుస్తున్నది.

విముక్తి ప్రాంతాలలో పౌర పరిపాలన

కలకత్తా, ఏప్రిల్ 18— మూడు వారాల పోరాటం తరువాత బంగ్లాదేశ్‌లోని విముక్తి ప్రాంతాలలో పౌర పరిపాలన పునరుద్ధరించినట్టు యునైటెడ్ ప్రెస్ ఇంటర్నేషనల్ విలేకరి శ్రీ ఎం.ఆర్. అఖ్తార్ తెలియజేస్తున్నారు.

ఈ ప్రాంతాలలో అధికారులలో అన్ని తరగతుల ప్రజలు పూర్తిగా సహకరిస్తున్నట్టు ఆయన చెప్పారు.

విముక్తి ప్రాంతాలలో సెంట్రల్ సర్వీసులోని నూటికి 40 వంతుల ఉద్యోగులు షేక్ ముజిబుర్ రహమాన్ పట్ల తమ విధేయత ప్రకటించినట్టు ఆయన తెలియజేశారు.

బోగ్రాలో సహా కొన్ని ప్రాంతాలలో ఉప్పు, కిరోసిన్ పంపిణీకి రేషన్ పద్ధతి ప్రవేశపెట్టినట్టు శ్రీ అఖ్తార్ చెప్పారు. బియ్యం, కోడిగుడ్లు చౌకగా అమ్ముతున్నారు.

బోగ్రా ప్రాంతంలో బ్యాంకులు వారానికి మూడురోజులు పనిచేస్తున్నవి.

కొచ్చిన్ నౌకాశ్రయాల కేంద్రం సంస్థాపన కార్యక్రమం అనుకున్న ప్రకారం కొనసాగుతున్నదని, 1975 సెప్టెంబర్ నాటికి ప్రాజెక్టు పూర్తి కాగలదని చీఫ్ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ ఎస్. కస్తూరి తెలియజేశారు.

విమోచన దళాలకు గెరిల్లా పోరాటంలో శిక్షణ

పశ్చిమపాకిస్తాన్ సైన్యాన్ని తుడిచిపెట్టడానికి ప్రారంభించనున్నట్టు అవామీలీగ్ ప్రకటన

హిల్లి బంగ్లాదేశ్, ఏప్రిల్ 18—

ముజిబుర్ రహమాన్ అనుయాయులకు గెరిల్లా యుద్ధంలో శిక్షణ గరపడానికి పెక్కుశిబిరాలను బంగ్లాదేశ్ విముక్తి సేనలు తెరచినట్టు అవామీలీగ్ నాయకులు తెలియజేశారు.

జాతీయ శాసనసభ సభ్యుడు డాక్టర్ వాకిల్ ఉద్దీన్ మండల్, రాష్ట్ర అసెంబ్లీ సభ్యుడు అజిజుర్ రహమాన్‌తో యు.ఎన్.ఐ. విలేకరి మాట్లాడుతూ "పశ్చిమ పాకిస్తానీ సేనలను తుడిచిపెట్టివేయడానికి ఇంకా చాలా శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు.

విముక్తి సైన్యం విజయావకాశాలపై వ్యాఖ్యానిస్తూ "అందుకుకొంతకాలంపడుతుంది మేమెంతో కష్టపడవలసివుంది" అనిఅన్నారు.

"ఆయుధాలు సామగ్రివంటి సహాయం లభించినట్లయితే ఈ వర్షా కాలంలోగానే విజయం సాధించగలం" అని వారు పేర్కొన్నారు.

నేషనల్ అవామీ పార్టీ నాయకుడు మౌలానా భాషానీ అనుయాయుల పాత్ర గురించి వ్యాఖ్యానిస్తూ, "వారికి శక్తిలేదు: వారిలో అయిదు శాతం మాత్రమే మా లక్ష్యానికి సహాయపడుతున్నా"రని మండల్, సర్దార్ ప్రభృతులు అన్నారు.

మరొక ప్రశ్నకు వారు సమాధానం చెబుతూ "భాషానీ అనుయాయులపట్ల పాకిస్తానీ సైన్యం అనుకూలంగా వుంది. వారిని ఎక్కడా సైన్యం చెదరగొట్టడం లేదు" అని అన్నారు.

భారత ప్రభుత్వం వైఖరిపట్ల తమకు తృప్తి కలిగిందని వివరించారు.

బంగ్లాదేశ్‌ను ముస్లిం దేశాలు గుర్తించనందుకు ఈ నాయకులు విచారాన్ని వ్యక్తం చేశారు.

నాన్-బెంగాలీలు ముఖ్యంగా బంగ్లాదేశ్‌లోని బీహార్, ఉత్తరప్రదేశ్‌లకు చెందిన మహమ్మదీయులు తమ పోరాటానికి చెన్నబోటు పొడుస్తున్నందుకు ఆందోళన వ్యక్తం చేశారు.

కలకత్తా రేడియో ఇంటర్వ్యూలో

ఆలిండియా రేడియో కలకత్తా కేంద్రం జరిపిన ఇంటర్వ్యూలో కూడా ఇకనుంచి కలకత్తా కార్యాలయం బంగ్లాదేశ్ దౌత్యకార్యాలయంగా వ్యవహరించగలదని చెప్పాడు.

ఇకనుంచి తన విధి నిర్వహణలో బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆదేశాలకోసం ఎదురుచూడగలనని అన్నారు.

బంగ్లాదేశ్‌లో తూర్పు బెంగాల్ ప్రజలు సాగిస్తున్న విముక్తి పోరాటానికి అయుధ సహాయం చేస్తూ ఇండియా పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాలలోకి జొక్యం చేసుకొంటున్నదని సైనిక ప్రభుత్వాధికారులు చేసిన ఆరోపణలను ఖండించారు.

"ఎటువంటి సైనిక సహాయం ఏ విధంగానుచేయకుండాఉత్పన్నమైనకారణకోసమే. ఇండియా సహాయం చేస్తున్నది. ఇండియా నైతిక సహాయం, వైద్య సహాయం చేస్తున్నది" అని అన్నారు.

ఎక్కిప పాకిస్తానీ సైనికాధికారులు పథకం ప్రకారం సాగిస్తున్న హత్యాకాండ నుంచి తప్పించుకొనడానికి భారతదేశంలోకి ప్రవేశిస్తున్న అసంఖ్యాకమైన బెంగాలీలకు నిలువ నీడ కల్పించడం వరకే ఇండియా సహాయం పరిమితమైవుందని శ్రీ అలీ అన్నారు.

గాయపడినవారికి, ప్రాణాలు పోతున్న వారికి, ఇండియా సహాయం చేస్తున్నదని కూడా ఆయన పేర్కొన్నారు.

సిబ్బంది చేసిన బంగ్లాదేశ్ అనుకూల నినాదాల అంతర్యంగురించి మాట్లాడుతూ బంగ్లాదేశ్‌తో పొత్తు పెట్టుకొంటున్నట్టు ప్రకటించడంద్వారా తాను అంతరాత్మ ప్రబోధాన్ని అనుసరించడమే కాకుండా సిబ్బంది అభిమతానికి తలవంచినట్టు ఆయన చెప్పారు.

సైనిక ప్రభుత్వంతో తెగతెంపులు చేసుకొనడానికి కారణాలు చెప్పవలసిందని కోరగా, ఎటువంటి కవ్వింపు లేకుండానే హత్యలుజరపడం, ఆటవికంగా పట్టణప్రాంతాలలో వందలు, వేలుగా ప్రజలను చంపడం, పట్టణ ప్రాంతాలను నాశనం చేయడంవంటి చర్యలవల్ల బంగ్లాదేశ్ సమస్యకు స్వాతంత్ర్య ప్రకటన మినహా మరెట్టి మార్గం లేదన్న అభిప్రాయానికి ప్రజలు వచ్చారని అన్నారు.

ఎన్నికల తరువాత పాకిస్తాన్ భావి ప్రధాన మంత్రి ముజిబుర్ రహమాన్ మాత్రమేనని ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ ప్రకటించడంతో ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులకు పరిపాలనను అప్పగించడంలో సైనిక ప్రభుత్వానికి చిత్తశుద్ధికలదని ప్రజలు భావించడం మొదలుపెట్టారని అయితే అనంతరం సైనిక ప్రభుత్వం చర్యలతో ప్రజలకు విస్మయం కలిగిందని శ్రీ అలీ చెప్పారు.

యాహ్యాఖాన్ ఢాకా పర్యటించడం, భుట్టో, ప్రెసిడెంట్ యాహ్యాలు బెంగాలీ నాయకులతో చర్చలు జరపడం వరకు ఈ నాటకం కొనసాగిందని హుస్సేన్ అలీ పేర్కొన్నారు.

పాకిస్తాన్ ప్రభుత్వం అధికారుల అభిప్రాయాలను ప్రజలు కంకించడం ప్రారంభించినా కూడా నిజాయితీతో, ముక్కుసూటిగా వ్యవహరించే ముజిబుర్ రహమాన్‌మాత్రం వారిని నమ్మి సంప్రతింపులను కొనసాగిందారని హుస్సేన్ అలీ అన్నారు.

పాకిస్తాన్ నాయకులు తిరిగి కరాచీకి వెళ్ళగానే పాకిస్తాన్ సైన్యం పశ్చిమ పాకిస్తానీ సైనికాధికారులు పథకం ప్రకారం హత్యాకాండను ప్రారంభించిందని, కడచిన 23 సంవత్సరాల పీడన ప్రకటన ద్వారాకన్న మార్గం లేదని ప్రజలు భావించినట్టు అయన వివరించారు.

జిన్నా, ఇకబ్‌ల ఫొటోల తొలగింపు

బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయంగా ప్రకటించబడినవెంటనే సెంట్రల్ హాలులోగల మహమ్మదాలీ జిన్నా, మహమ్మద్ ఇకబ్‌ల చిత్రపటాలను తొలగించారు.

ఆ చిత్రాలను తొలగించి ముజిబుర్ రెహమాన్, ప్రముఖ కవి కాజి నజరుల్ ఇస్లాం ఫోటోలను తగిలించారు.

రేడియో పాకిస్తాన్ మౌనం

బంగ్లాదేశ్ ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేయడానికి విశ్వాసించుకొని నట్టు కలకత్తాలోని పాకిస్తాన్ డిప్యూటి హైకమిషనర్ చేసిన ప్రకటనను పాకిస్తాన్ రేడియో నేడు తన వార్తలలో ప్రస్తావించనే లేదు.

పాకిస్తాన్ హైకమిషన్‌లోని అరుగురు దౌత్యఉద్యోగులు భారతప్రభుత్వం రక్షణను ఈ నెల ఆరవ తేదీన కోరిన సంఘటనను కూడా పాకిస్తాన్ రేడియో ప్రస్తావించక పోవడం గమనార్హం.

ముజిబుర్‌కు అనారోగ్యం?

సైనిక ఆసుపత్రిలో చికిత్స పొందారట

రావల్పిండి, ఏప్రిల్ 18— రావల్పిండిలోని సైన్యానికి ఆసుపత్రిలో చికిత్స అనంతరం అవామీలీగ్ నాయకుడు ముజిబుర్ రహమాన్‌ను మరొక జైలుకు తరలించినట్టు వైద్యుల సమాచారం ప్రకారం తెలుస్తున్నది.

అయన నిరశనదీక్షలో వున్నట్టు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

అవామీలీగ్ నాయకుడు శ్రీ రహమాన్‌కు హృద్రోగం నిమిత్తం ఆసుపత్రిలో వైద్యం జరిగినట్టు ఆసుపత్రి వర్గాలు ప్రకటించాయి.

ఇంతకు ముందు శ్రీ ముజిబుర్‌కు హృదయ సంబంధమైన వ్యాధి వున్నట్టు తెలియదు.

ఈ నెల 8 వ తేదీన అటాన్ పోర్టునుంచి ఆయనను ఆసుపత్రికి తీసుకొని వచ్చారు.

సూయెజ్ కాల్వా తెరచే సమస్యపై సంప్రతింపులు

కొత్తసమాఖ్య ఏర్పాటుదృష్ట్యా జరగబోదని ఇజ్రాయెల్ పత్రిక వ్యాఖ్య

టెల్‌అవీవ్ ఏప్రిల్ 18 — అరబ్ రిపబ్లిక్, సిరియా, లిబియాలతో అరబ్ రిపబ్లిక్స్ సమాఖ్య ఏర్పడడంతో సూయెజ్ కాల్వాను తిరిగి తెరచే విషయంపై అరబ్ రిపబ్లిక్‌తో ప్రత్యేక ఏర్పాటు చేసుకొనడానికి అవకాశాలు లేవని ఇజ్రాయెల్ వార్తా పత్రిక వ్యాఖ్యానించింది.

అరబ్ ప్రపంచంలో కొత్త పరిస్థితి దృష్ట్యా సూయెజ్ కాల్వాను తెరచే సమస్యను గురించి ఇజ్రాయెల్ మంత్రివర్గం చర్చించబోదని ఆ పత్రిక పేర్కొన్నది.

బంగ్లాదేశ్ రిపబ్లిక్ గుర్తింపు సమస్య

భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి వెల్లడి

లూధియానా, ఏప్రిల్ 18—

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించే సమస్యను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నటు రాష్ట్రపతి శ్రీ వి. వి గిరి చెప్పారు.

ఆయన ఇక్కడకు 15 మైళ్ళదూరంలో గల గురుపాల్‌సాహర్‌లో పత్రికలవారితో మాట్లాడుతూ పై విధంగా చెప్పారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించడంలో ప్రభుత్వం ఎందుకు ఇంత జాప్యం చేస్తున్నదని పత్రికలవారు ప్రశ్నించగా, బంగ్లాదేశ్ ప్రజలపట్ల భారత ప్రభుత్వానికి సానుభూతి కలదని అన్నారు. ఈ సమస్యపై నిర్ణయం గైకొనవలసింది భారత ప్రధాని, కేంద్ర మంత్రివర్గమని శ్రీ గిరి చెప్పారు.

బంగ్లాదేశ్ వీర ప్రజానీకంపట్ల తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

పార్లమెంట్ ప్రత్యేక సమావేశానికి శ్రీ సమర్ గుహ విజ్ఞప్తి

కలకత్తా, ఏప్రిల్ 18— బంగ్లాదేశ్ సమస్య పట్ల జాతీయ విధానాన్ని రూపొందించడానికి పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేయాలని లోకసభలో ప్రజా సోషలిస్టుపార్టీ గ్రూప్ నాయకుడు శ్రీ సమర్ గుహ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి విజ్ఞప్తి చేశారు.

ప్రధానికి ఆయన ఒక లేఖ వ్రాస్తూబంగ్లాదేశ్ ప్రభుత్వానికి గుర్తింపు, బంగ్లాదేశ్‌లో పాక్‌సేనల హత్యాకాండ, బంగ్లాదేశ్ నుంచి భారత భూభాగంలోకి కాందిశీకుల ప్రవేశం వంటి ప్రధాన సమస్యలపై జాతీయ విధానం రూపొందించవలసి వున్నదని పేర్కొన్నారు.

బెంగుళూరు సభ తీర్మానం

బెంగుళూరు, ఏప్రిల్ 18— బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాన్ని గుర్తించాలని, ఆదేశ ప్రజలకు సహాయంచేయాలని నిన్న ఇక్కడ బెంగుళూరు శాంతిసంఘం, ఆఫ్రో-ఆసియా సంఘీభావ సంఘం ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన బహిరంగసభలో తీర్మానించారు.

బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ సైన్యం జరుపుతున్న హత్యాకాండను సభవారు ఖండించారు.

నగదు రూపంలోను, వస్తురూపంలోను బంగ్లాదేశ్ ప్రజలకు సహాయం చేయవలసిందని బెంగుళూరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సభకు మేయర్ శ్రీ జె. లింగయ్య అధ్యక్షత వహించారు.

బొంబాయి జర్నలిస్టుల సంఘం ఖండన

బొంబాయి, ఏప్రిల్ 18— బంగ్లాదేశ్‌లో పత్రికా స్వాతంత్ర్యాన్ని అణచివేస్తున్న పాకిస్తాన్ అధికారుల చర్యను బొంబాయి జర్నలిస్టుల సంఘం ఖండించింది.

పాకిస్తాన్ సైనిక పాలకులు ప్రారంభించిన అంతర్యుద్ధాన్ని ఖండించవలసిందిగా పాకిస్తాన్ జర్నలిస్టుల సమాఖ్యకు విజ్ఞప్తి చేస్తూ నిన్న ఇక్కడ జరిగిన వార్షిక సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

పాక్ సైన్యంనుంచి బెంగాలీల ఏరివేత

కరాచీ, ఏప్రిల్ 18— పాకిస్తాన్ సాయుధ దళాలనుంచి, ప్రధానమైన పౌర ఉద్యోగాల నుంచి బెంగాలీలను ఏరివేస్తున్నట్టు వార్తలు అందాయి.

బెంగాలీల ఏరివేత సాయుధ దళాలలో అన్ని భాగాలలో ముఖ్యంగా వైమానిక దళంలో ఎక్కువగా వుంటుందని అనధికార వర్గాలవారు చెప్పారు.

యాహ్యాఖాన్ సైనిక ప్రభుత్వంలో ఉన్నత ఉద్యోగాలలోవున్న 20 మంది బెంగాలీలు తమ ఉద్యోగాలను కోల్పోవడమో, క్రింది ఉద్యోగాలు మార్చడమో జరిగిట్టు తెలుస్తున్నది.

పాకిస్తాన్ కరెన్సీ విలువ తగ్గింపు అనివార్యమా?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18— పాకిస్తాన్ కరెన్సీ విలువ తగ్గింపు అనివార్యమని ఇక్కడ అర్థికవర్గాలవారు భయపడుతున్నారు.

పాకిస్తాన్ విదేశీ కరెన్సీ నిల్వలు తగ్గిపోవడంతో తగువర్యాలు గైకొనవలసిందిగా పాకిస్తాన్ ప్రభుత్వంపై అంతర్జాతీయద్యాంకి వత్తిడితెస్తున్నది.

మంత్రివర్గంలో ప్రవేశానికి కేరళ కాంగ్రెసు సంసిద్ధత

శ్రీ బాలకృష్ణపిళ్ళై ప్రకటన

అలెప్పీ, ఏప్రిల్ 19— కేరళ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. బాలకృష్ణపిళ్ళై నిన్న ఇక్కడ మాట్లాడుతూ, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన గల యునైటెడ్ ఫ్రంట్ తమ పార్టీకి గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించిన పక్షంలో అచ్యుతమీనన్ మంత్రివర్గంలో చేరడానికి తాము సంసిద్ధంగా వున్నట్టు ప్రకటించారు.

తాము మంత్రివర్గంలో ప్రవేశించకుండా యునైటెడ్ ఫ్రంట్ ఉన్నతాధికార సమన్వయ సంఘంలో స్థానాన్ని వాంఛించబోమని ఆయన స్పష్టం చేశాడు.

మంత్రివర్గంలో చేరడానికి తమ పార్టీ కొన్ని ప్రధానమైన షరతులు విధిస్తున్నదని, అందులో పార్టీల బలాబలాల ప్రాతిపదికపై ఫ్రంట్‌లోని భాగస్వామి పక్షాల మధ్య పోర్టుఫోలియోలను పునర్విభజన చేయాలనేది ఒకటని శ్రీ పిళ్ళై వెల్లడించారు.

ముఖ్యమంత్రి సూచనపట్ల ముస్లింలీగ్ నాయకుని హర్షం

కొచ్చిన్, ఏప్రిల్ 19— కేరళ ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ ఖంగర్ నిన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గంలో కొత్త కాంగ్రెసుకు ప్రవేశం విషయమై ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ అనుసరిస్తున్న వైఖరిపట్ల హర్షం ప్రకటించారు.

యునైటెడ్ ఫ్రంట్ కొత్తకాంగ్రెసు సమన్వయ సంఘం ఈ ప్రతిపాదన గురించి చర్చించగలదని ఆయన చెప్పాడు.

కొట్టాయం జిల్లా కొత్త కాంగ్రెసు కమిటీ వ్యతిరేక

కొట్టాయం, ఏప్రిల్ 19—

కమ్యూనిస్టు ప్రంటు మంత్రివర్గంలో కొత్త కాంగ్రెసుపార్టీ చేరరాదని కోట్టయం జిల్లా కాంగ్రెసు కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ కమిటీ సమావేశానికి కొత్త అధ్యక్షుడు శ్రీ పి.ఎస్. జాన్ అధ్యక్షత వహించారు.

ఆర్. ఎస్. పి. పైఖరి

కొట్టాయం, ఏప్రిల్ 19— కేరళ మంత్రివర్గంలో కొత్త కాంగ్రెసు వారి చేరాలన్న విషయమై కేరళ రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ ఇంకా ఎట్టి నిర్ణయాన్ని చేయలేదు.

ఆర్. ఎస్. పి. రెవిన్యూ మంత్రి శ్రీ దేవీ జాన్ నిన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, మంత్రివర్గంలో చేరడమో, లేదా ముందు కొత్త కాంగ్రెసు పార్టీ నిర్ణయం తీసికోవలసి వుందని చెప్పాడు.

అనంతపురం జిల్లాలో మంచినీటికి కటకట

అనంతపురం, ఏప్రిల్ 19— అనంతపురంజిల్లా కొడిగెనహళ్ళి సమితిలో మంచినీటి కొరత ఏర్పడింది. గ్రామస్తులు మంచినీటి కోసం దూరంతీరి విలబడవలసి వస్తున్నదట.

కొత్తమంది మంచినీటికోసం ఇరిగేషన్ దావులను మైళ్ళ తరబడి పోతున్నారు. అయితే ఈ దావులుకూడా ఎండిపోతున్నట్టు సమితి ప్రెసిడెంట్ శ్రీ కె. నాగభూషణ రెడ్డి ప్రకటించారు.

110 గ్రామాలలో గల 225 మంచినీటి దావులను లోతుచేయడానికి లక్ష 13వేల కేటాయింప వలసిందని శ్రీ రెడ్డి కోరారు.

ఇండియా కార్బన్ ధరలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— 85 శాతం దేశీయమైన విడిభాగాలతో ఇండియాలోనే నిర్మించిన కారు ప్యాక్టరీ ధర బరోపాలో నిర్మించబడిన కారుకన్న 120శాతం ఎక్కువ.

1966వ సంవత్సరం లెక్కల ప్రకారం ప్రపంచద్యాంకి అందనాల ప్రకారం ఇండియాలో నిర్మించబడే కార్బన్ ధరలు ఎక్కువగా వుండడానికి కారణం అంతర్జాతీయ స్థాయిలో శక్తివంతమైన కంపెనీల పోటీకి ఇండియాలోని కంపెనీల ఉత్పత్తి తట్టుకోలేదు.

బంజర్ల సాగు

శ్రీకాకుళంజిల్లా ఏజన్సీ ప్రాంతంలో కృషి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, ఏప్రిల్ 19— శ్రీకాకుళం జిల్లాలోని ఈ క్రింది ప్రాంతాలకు చెందిన అడవి బంజరుభూములకు కట్టలు వేయడం, గట్లు పెట్టడం, చదును చేయడం పూర్తి అయినట్టు శ్రీ టి. సర్వేశ్వరరావు తెలియచేశారు. శ్రీకాకుళం కలెక్టర్ శ్రీ బి. ఎస్. యుగంధర్ గిరిజన కార్పొరేషన్ జనరల్ మేనేజరు శ్రీ టి. సర్వేశ్వరరావు ఈ నెల మొదటి వారంలో బసపసాయి, కాగడా, బూదోంచే మొదలైన అడవి ప్రాంతం గ్రామాలను సందర్శించి అయా ప్రాంతాలలోని అడవి బంజర్లను సాగులోకి తీసుకొనిరావడానికి జరుగుతున్న కృషిని పరిశీలించారు. బసపసాయి గ్రామంలోని 150 ఎకరాల భూమికి, కాగడాలోని 250 ఎకరాలకు కట్టలు (బండ్లు) పోయడం, చదునుచేయడం పూర్తి అయినదనీ బూదోంచే గ్రామంలోని 350 ఎకరాల అడవి బంజరులో 300 ఎకరాలకు కట్టలు వేయడం పూర్తి అయినదనీ నేల చదును చేయడానికి అడుబుల్‌డోజ్లను ఉపయోగించడం జరుగుతున్నదనీ, మూడు వ్యవసాయ క్షేత్రాలకు చెందిన 250 ఎకరాలలో 100 ఎకరాలకు కట్టలు పోసినట్లు చేయడం లెవెల్ చేయడం జరిగిందనీ అయన చెప్పాడు.

ట్రాక్టర్లతో భూమిని దున్నడం జరుగుతున్నదని శ్రీ సర్వేశ్వరరావు తెలిపాడు. మూడు వ్యవసాయ క్షేత్రాలలో జరుగుతున్న పనిని గమనించడానికి, విడివిడిగా ముగ్గురు మేస్త్రీలను నియమించడానికి నిర్ణయించినట్టు ఆయన చెప్పాడు.

ఈ వ్యవసాయ క్షేత్రాలలోని భూములను సాగుచేసుకొనే గిరిజన రైతులు వ్యవసాయ శాఖ అధికారులను కలుసుకొని వారి అవసరమైన సలహాలను పొందుతున్నట్టు శ్రీ రావు చెప్పారు. ఇచ్చేగొట్టివి, గుమిడి, ఇచ్చాపూర్, రూయికిల్లద అర్బాడ ప్రాంతాలలోని అడవి బంజరు భూములను సాగులోకి తీసుకొని చచ్చే కార్యక్రమాన్ని వచ్చేనెలలో అమలుకు తీసుకోవడం జరుగుతుందన్నారు.

గొర్లే నీతారామపురంలోని 400 ఎకరాలలో వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ వారి 20 బుల్డోజర్లు పనిచేస్తున్నాయనీ, శ్రీకాకుళం జిల్లాలో 10 రిగ్ యంత్రాలు పనిచేస్తున్నాయనీ అన్నారు.

వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ జిల్లా మేనేజరు, కార్పొరేషన్ జనరల్ మేనేజరుకు చేసిన విజ్ఞప్తిలో శ్రీకాకుళం జిల్లాకు అదు ట్రాక్టర్లు సరఫరా చేయవలసిందని కోరాడు.

తేయాకు రోటల పెంపకానికి ప్రభుత్వ భూములను ఆక్రమించుకొనడాన్ని కనుగొనే నిమిత్తం ఎనిమిది సంచార తనిఖీ దళాలను ఏర్పాటు చే

రాష్ట్రంలో ఉద్యోగుల సమ్మె: జవ్వాది లక్ష్మయ్య నాయుడుగారి విజ్ఞప్తి

పెనుగొండ, ఏప్రిల్ 19— శాసన సభ్యులు శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడు నేడొక ప్రకటన చేస్తూ ఈ కింది విధంగా తెలియచేశారు:

"సమ్మె చేస్తున్న ఉద్యోగుల సమస్యలు న్యాయ సమ్మతమయినట్టివి, తక్షణమే పరిష్కరించదగినట్టివి.

ప్రభుత్వం విధానంవల్ల ప్రజల కిరసన వ్యక్తమవుతున్నది. ఉద్యోగులు ఇదివరకెన్నడు లేని ఐక్యత, దృఢనిశ్చయం ప్రకటిస్తూ ప్రజలం అన్ని వర్గాలనుంచి తమకు సానుభూతిని చేకూర్చుకొంటున్నారు.

కనుక, ప్రభుత్వం వెంటనే కదలి, ఉద్యోగుల ప్రతినిధులతో సంప్రదించి వారికోర్కెలను తీర్చి సమ్మెను ఆపుచేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

భీమవరంలో సభ

భీమవరం, ఏప్రిల్ 19 — సమ్మె జయప్రదం అయి, అన్ని కార్యాలయాలలోను పని స్తంభించినప్పటికి ప్రభుత్వం ఏ విధంగాను పట్టించుకొనక పూరుకోవడం వలన ప్రజల దృష్టిని కేంద్రీకరించడానికి స్థానిక రాష్ట్ర ఉద్యోగుల యూనియన్లు, అసోసియేషన్ల సంయుక్త సమితి ఆధ్వర్యాన మొన్న సుమారు వెయ్యిమంది ప్రత్యేక బ్యాడ్జీలను ధరించి పురవీధులం ఊరేగింపు జరిపి గ్రామోద్యోగుల భవనంలో శ్రీ ఫిలిప్పీన్ అధ్యక్షతన సభ జరిపారు.

టీచర్సు యూనియన్ కార్యవర్గం అభ్యర్థన

విజయవాడ, ఏప్రిల్ 19 - తమ న్యాయమైన అరు కోర్కెలకొరకు 12 వ తేదీ నుంచి శాంతియుతంగా సమ్మె చేస్తున్న ఆంధ్ర ప్రాంతం 12 జిల్లాలలోని వేలాది మంది ఉపాధ్యాయులను ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ కార్యవర్గం అభినందించినది.

సమ్మెను విరమింపచేయడానికి వాగ్దానాలు, పబ్లిక్ పరీక్షలను బహిష్కరించవలెన ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు కార్యవర్గం విజ్ఞప్తి చేసినది. సమ్మె పరిష్కారం అనంతరం వాయిదాపడిన పరీక్షలను నడిపి ఫలితాలను ప్రకటించగలమని విద్యార్థులకు, తల్లిదండ్రులకు కార్యవర్గం హామీ ఇచ్చినది.

ప్రదేశ్ టీచర్స్ యూనియన్ కార్యవర్గం వైస్-ప్రెసిడెంటు శ్రీ ఎస్ ఎ. సలాంఖాన్ అధ్యక్షతన నిన్న ఇక్కడ సమావేశమైనది

ప్రధాన కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి సమ్మె పరిస్థితి గురించి వివేదికను ఇచ్చారు.

తాత్కాలిక సహాయంతో సహా తమ అరు కోర్కెల గురించి జె. సి. ఇ.లో సంప్రతింపులకు ప్రభుత్వం పూనుకొనకపోవడం పట్ల విచారాన్ని, ఆగ్రహాన్ని, ఆవేశాన్ని ప్రకటిస్తూ 15 మంది సమావేశంలో మాట్లాడారు.

విద్యాశాఖ డైరెక్టరు తాను పరీక్షల కమిషనరుగా నడుపవలసిన ఎస్. ఎస్. సి., ఎస్. ఎస్. ఎల్. సి, తదితర పబ్లిక్ పరీక్షలను సమ్మెరుష్ట్యా వాయిదావేసి, తన కింది అధికారులయిన జిల్లా విద్యాశాఖాధికారులను జిలా స్థాయి పరీక్షలను నడపవలెనని ఆదేశించడం పట ఈ కార్యవర్గం తీవ్రమైన అభ్యంతరాన్ని ప్రకటించినది.

సమావేశానికి విశాఖపట్నం, కర్నూలు తదితర దూరప్రాంతాలనుంచి కూడా 40 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రజల ఇక్కట్లు

శ్రీకాకుళం, ఏప్రిల్ 19— శాసనమండలి సభ్యుడు శ్రీ ఎస్.టి పి.వి. కూర్మాచార్యులు శ్రీకాకుళం జిల్లాలోని వివిధ ప్రాంతాలలో పర్యటించి జిల్లా కొనసాగుతున్న ఎస్. జి. ఓ. ల సమ్మె పరిస్థితిని పరిశీలించారు. తాను పర్యటించిన ప్రతిప్రాంతంలోను ప్రభుత్వోద్యోగుల సమ్మెజయప్రదంగా కొనసాగుతున్నదన్నారు. జిల్లాలోని హైస్కూలు ఎలిమెంటరీ స్కూళ్ళ ఉపాధ్యాయులు కూడా సమ్మెలో పాలొంటున్నారని రాశారు. చీపురుపల్లి, నరసన్నపేట, ఇచ్ఛాపురం ప్రాంతాలలోని ఉపాధ్యాయులు సమ్మెలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారని ఆయన చెప్పారు.

చీరాల

చీరాల, ఏప్రిల్ 19— గత ఆరురోజులుగా ఇక్కడ ఎస్. జి. ఓ. ల సమ్మె కొనసాగుతున్నది. ఉపాధ్యాయులు మునిసిపల్ ఉద్యోగులు పాలిభద్ర సిబ్బంది సమ్మెలో పాలొంటున్నారు. సమ్మె కారణంగా ఎట్టణంలోని పాఠశాలలను మూసివేశారు. ఊరిలోని వీధులు మురికి కూపాలుగా మారినవి.

ఇటీవలి వర్షాలవల్ల మునిసిపల్ మార్కెట్టు సమీప ప్రాంతం మురికినీటితో నిండి వున్నది. వీధి దీపాలు వెలగడంలేదు. వీధులను శుభ్రపరచడానికి మునిసిపల్ అధికారులు ప్రయత్నమైనవు ఎర్పాట్లు చేయలేదు.

* * * *

కొత్తగూడెం, ఏప్రిల్ 19 తాత్కాలిక సహాయం చేయాలని కోరుతూ మూడు 400 మంది ఎస్. జి. ఓ.లు, నాల్గవ తరగతి ఉద్యోగులు, ఉపాధ్యాయులు మొన్నరాత్రి ఇక్కడ ప్రధాన వీధులలో ఊరేగింపు జరిపారు. అన్ని సర్వీసులలోనివారికి ఒకే రకమైన కనీసమూలవేతన అమలుజరపాలని, జనాభాతో సంబంధం లేకుండా అందరికి పట్టణ, ఇంటిఅద్దె అలవెన్సు ఇవ్వాలని, తాత్కాలిక ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధం చేయాలని కూడా వారు వినతులు ఇచ్చారు.

తరువాత జరిగిన బహిరంగసభకు శ్రీ ఎం. ఇక్బాల్‌బేగ్ అధ్యక్షత వహించారు.

సమ్మె చేస్తున్న ఉద్యోగుల కోర్కెలను బలపరుస్తూ, ఉద్యోగుల కోర్కెలను ప్రభుత్వం తక్షణం అంగీకరించాలని కోరుతూ కొత్తగూడెం సమితి అధ్యక్షుడు శ్రీ చెరుకూరి కాశయ్య, మితవాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎం. కొమరయ్య, మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎర్రా సత్యనారాయణ సభలో ప్రసంగించారు.



రాజమండ్రిలో శ్రీ కందుకూరి వీరేశలింగం జయంత్యుత్సవం సందర్భంగా గౌతమీ గ్రంథాలయంలో నిర్మించిన సాహిత్య పరిశోధన విభాగానికి ప్రారంభోత్సవంచేస్తున్న జిల్లాకలెక్టర్ శ్రీ ఎన్. మాలకొండయ్య

ఎస్. జి. ఓ. ల సమ్మె రెండవ వారం కొనసాగింపు

పరిస్థితి సమీక్షించి, భవిష్యత్ చర్యలు నిర్ణయించడానికి నేడే మంత్రివర్గ సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 19—

నాలుగు లక్షలమంది ప్రభుత్వోద్యోగులు నిరవధిక సమ్మె ప్రారంభించి నేడు రెండవ వారంలో ప్రవేశించినప్పటికి ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉభయులు కూడా తమ తమ విధానాలకే కట్టుబడి వున్నారు.

తాత్కాలిక సహాయం చేయాలని, గత సంవత్సరం ఏప్రిల్ నెలలో ఇచ్చిన హామీలను అమలుజరపాలని కోరుతూ రాష్ట్ర ఉద్యోగులు గత 12 వ తేదీనుంచి నిరవధిక సమ్మె ప్రారంభించారు.

ఇతర విషయాలతోపాటు ఉద్యోగుల సమ్మె ఎడయం కూడా చర్చించడానికి మంత్రివర్గ అత్యవసర సమావేశం రేపు జరుగబోతున్నది.

మంచినీరు, విద్యుత్ సరఫరా, ఇతర అత్యవసర సర్వీసులనుఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహిస్తున్నారు. ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండడానికిగాను, సమ్మెలో పాల్గొంటున్నట్టయితే, ఎవిలో ప్రవేశించవలసిందని ఐ.ఎన్.టి.యు.సి. నాయకత్వాన వున్న ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, ఆస్పత్రి ఉద్యోగుల సంఘం, హైదరాబాద్ వాటర్ వర్క్సు ఉద్యోగుల సంఘం ఉద్యోగులకు విజ్ఞప్తి చేసింది.

అయితే, సర్వీసు సంఘాల ప్రతినిధులతో సంప్రతింపులు జరపవలసిందని ఆ రెండు సంఘాలు ప్రభుత్వాన్ని కోరాయి.

దాదాపు వంద పనివారందరూ సమ్మెలో చేరడంవల్ల ఉస్మానియా ఆస్పత్రిలోని రోగులకు పాలు, రొట్టె మాత్రం సప్లయి చేస్తున్నారు. అత్యవసర పనులను చూడడానికి తాత్కాలిక రజకులను, ఫార్మసిస్టులను నియమించారు. గాంధి ఆస్పత్రి హోంగార్డులు, తాత్కాలిక ఉద్యోగులు కొన్ని పనులు చేస్తున్నారు

సమ్మెలో పాల్గొన్న ఆస్పత్రి ఉద్యోగులు తమను పనిచేయమని కోరినప్పుడు, రిజిస్టరులో సంతకాలు చేయకుండా స్వచ్ఛందంగా పనిచేయవలసిందిని కోరినట్టు ఆంధ్రప్రదేశ్ ఎస్. జి. ఓ. ల సంఘం ప్రతినిధి వివరించారు.

సెక్రటేరియట్ భవనాలకు కావలి కాస్తున్న భద్రతాదళ సభ్యులు కూడా సమ్మెలో పాల్గొనడంవల్ల, ఆ బాధ్యతను పోలీసులు, హోంగార్డులు నిర్వహిస్తున్నారు.

సమ్మె పరిస్థితిని గురించి చర్చించడానికి మాత్రమే ఏర్పాటుచేసిన మంత్రి క్యాబినెట్ సమావేశం రేపు ఉదయం 9 గంటలకు ముఖ్యమంత్రి నివాసభవనంలో జరుగుతుంది.

ఆందోళనను తీవ్రతరం చేయాలని ఉద్యోగులు చేసిన నిర్ణయం దృష్ట్యా ప్రభుత్వం కఠిన వైఖరి తీసుకోవచ్చునని భావిస్తున్నారు. కార్యక్రమం తీవ్రతరం చేయడం భాగంగా ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఉద్యోగులు పికెటింగ్ జరపడం వంటి ప్రత్యక్ష చర్యలకు తలపడవచ్చునని తెలుస్తున్నది. సమ్మె జయప్రదం చేయడానికి, ఉద్యోగుల ప్రతినిధులతో ప్రభుత్వం సంప్రతింపులు ప్రారంభించేటట్టు వత్తిడి చేయడానికి, సమ్మెవల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను త్వరగా తొలగించడానికి ఉద్యోగులు ఈ చర్యలకు తలపడవచ్చునని అనుకుంటున్నారు.

"ముఖ్యమంత్రి దొనీ దొనీ' అంటూ నినాదాలిస్తూ సెక్రటేరియట్, విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయంతో సహా ప్రభుత్వ కార్యాలయాల ఎదుట సమ్మె చేస్తున్న ఉద్యోగులు నేడు ప్రదర్శనలు జరిపారు.

గతవారంలోలాగానే నేడు సెక్రటేరియట్ ఇతర కార్యాలయాలలో ఉద్యోగం హాజరు తక్కువగా వుంది. కాని, సెక్రటేరియట్‌లో 12 శాతం వుద్యోగులు హాజరైనట్టు ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. గతవారంలో మూడు రోజులు వరుసగా ఇచ్చిన లెక్కలనే ఆయన ఇచ్చారు.

ముఖ్యమంత్రికి శ్రీఅన్నదాత మాధవరావు లేఖ

శాసనసభ్యుడు శ్రీ అన్నదాత మాధవరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖలో, సమ్మెవల్ల పరిపాలన స్థంభించి పోయిందని, ప్రజలు అనేక ఇబ్బందులుపాలౌతున్నారని తెలియ జేశారు.

ఉద్యోగుల కోర్కెలు న్యాయ సమ్మతమైనవని తెలియ జేస్తూ, ఉద్యోగుల కోర్కెలు పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వక్రదృష్టి శ్రీ మాధవరావు విచారం వెలిబుచ్చారు. ఉద్యోగుల నాయకులతోను, ప్రతిపక్షాల నాయకులతోను సంప్రతింపులు జరపడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని, అప్పుడే న్యాయమైన పరిష్కారం కుదురుతుందని ఆ లేఖ ఆయన తెలియజేశారు.

ఉన్నతాధికారుల సమావేశం

రాష్ట్రంలోని సమ్మె పరిస్థితిని గురించి సమీక్షించడానికి అధికారుల ఉన్నతస్థాయి సమావేశం నిన్న ఇక్కడ సచివాలయంలో జరిగింది.

కొత్తవారిని చేర్చుకోమని అన్నిశాఖలకు ఆదేశాలు ఇచ్చినట్టు తెలుస్తున్నది.

సమ్మెలో చేరడానికి మహబూబ్‌నగర్ నాలవ తరగతి ఉద్యోగుల నిర్ణయం

సోమవారంనుంచి సమ్మెలో చేరాలనిమహబూబ్‌నగర్ పట్టణాన్ని జరిగిన నాల్గవ తరగతి ఉద్యోగుల సర్వసభ్య సమావేశంలో నిర్ణయించారు. ఆసమావేశంలో ఇతరులతోపాటు తెంగాణా నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు శ్రీ బి. ఓదయ్య, శ్రీ పి. రాజయ్యకూడా ప్రసంగించారు.

తమ కోర్కెలు సాధించేవరకు బహిష్కరణాన్ని, సంక్షోభాన్ని నిలబెట్టవలసిందని సమ్మెచేస్తున్న ప్రభుత్వ ప్రయివేట్లకు తెలంగాణా ప్రభుత్వ ప్రయివేట్ల సంఘం అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎం. స్వామి నేడు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

శ్రీకాకుళం జిలా ఉపాధ్యాయుల సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, ఏప్రిల్ 19— శ్రీ ఎస్. గురునాథరావు అధ్యక్షతన శ్రీకాకుళం జిల్లాలోని ఉపాధ్యాయులు నిన్న ఇక్కడ జిల్లా పరిషత్ అతిథి గృహంలో సమావేశమయ్యారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ ఎస్.టి.పి.వి. కూర్మాచార్యులు సమావేశంలో ప్రసంగించారు. సమ్మెలో పాల్గొనవలసిందని అయన విజ్ఞప్తి చేశారు.

జిల్లా స్థాయిలో ఏడుగురిలో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు.

గుంటూరు జిల్లా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చిలకలూరిపేట ఏప్రిల్ 19 గుంటూరు జిల్లా చిలకలూరిపేటకు చెందిన 12 వ వర్తక, వాణిజ్య సంస్థలవారు మొన్న ఒక సంయుక్త ప్రకటనచేస్తూ, ఉద్యోగుల న్యాయమయిన కోర్కెలను వెంటనే నెరవేర్చి వారి సమ్మె విరమణకు దోహదం చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

చిలకలూరిపేట పట్టణ ఫ్యాన్సీ గూడు, మర్చంట్సు అసోసియేషన్, వాణిజ్యమండలి రైస్ మర్చంట్సు అసోసియేషన్, పట్టణ వ్యాపారస్తుల సంఘం, కిరాణా మర్చంట్సు అసోసియేషన్, కిరాణాదుల వ్యాపారస్తుల సంఘం, నాయీబ్రాహ్మణ సంఘం, మెడికల్ షాపు అసోసియేషన్, టెక్స్‌టైలు డీలర్సు అసోసియేషన్, టైలర్సు యూనియన్, బకర్స్ మర్చంట్సు అసోసియేషన్, మెటల్ మర్చంట్సు అసోసియేషన్ ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే తీర్చవలసినదిగా విజ్ఞప్తిచేశాయి.

పారిశుద్ధ్యం పరిస్థితి

ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్న సందర్భంగా పట్టణంలోని వీధులన్నీ చెత్త కుప్పలతో మురికినీటి దుర్గంధపు వాసనలో నిండిపోక్యం కలుగచేసికొని సమ్మెను నివారించవున్నది. పారిశుద్ధ్య శాఖ పనిచేయనందున పట్టణం దొడ్లు నిండిపోయి దుర్గంధపు వాసన కొడుతున్నది. అంటువ్యాధులు ప్రబలగలవని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

సమ్మె పరిస్థితి

సమ్మె ఇక్కడ నూటికి నూరుపాళ్ళు విజయవంతంగా కొనసాగుతున్నది. నగర పాలన, పారిశుద్ధ్యం పూర్తిగా దెబ్బతిన్నాయి.

పరిసర గ్రామాలైన పసుమర్రు, మురికిపూడి, కావూరు, ఎర్లపాడు, జగ్గయ్యపురం బొప్పూడి, వేలూరు తదితర గ్రామాలలోను, నారెండ్ల సమితి ఉద్యోగులు, ఉపాధ్యాయులు సమ్మెలో భాగస్వాములై జయప్రద మొనర్చుతున్నారు.

శ్రీ వెంకటేశం విజ్ఞప్తి

కుప్పం, ఏప్రిల్ 19— శాసన సభ్యులు శ్రీ డి వెంకటేశం నేడొక ప్రకటన చేస్తూ ఈ కింది విధంగా విజ్ఞప్తి చేశారు:

"రాష్ట్రం మొత్తంమీద ప్రస్తుతం సమ్మె ప్రశాంతంగా, సమగ్రంగా జరుగుతున్నది. దీనితో పౌరజీవితం స్తంభించిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మునిసిపల్ ఉద్యోగులు, పంచాయతీ వర్కర్లు సమ్మెలో పాల్గొనడంచేత పారిశుద్ధ్యం దెబ్బతింటున్నది. ప్రజారోగ్యం దెబ్బతినే పరిస్థితులు ఏర్పడుతున్నాయి

రాష్ట్రమంతటా పబ్లిక్ పరీక్షలతోపాటు కామన్ పరీక్షలు కూడా వాయిదాపడడంచేత విద్యార్థుల కెంతో నష్టం వాటిల్లింది.

ప్రభుత్వం వెంటనే సమ్మె నివారణకు చర్యలు చైకొనవలెనని కోరుతున్నాను."

మరొకరి విజ్ఞప్తి

తెనాలి, ఏప్రిల్ 19— ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య సమరయోధుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పసుపులేటి కృష్ణమూర్తి ఈ కింది విధంగా తెలియచేశారు:

"12 వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వోద్యోగులు జేసిన వ్యయం చెందుచు దృష్ట్యా తమ కోర్కెలను తీర్చవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ సమ్మెను కొనసాగిస్తున్నారు. ఈ సమ్మెవల్ల కోర్కెలను తీర్చవలసినది, తీర్చగలిగినది ప్రభుత్వం మాత్రమే. ప్రభుత్వానికి, ప్రభుత్వోద్యోగులకు ఏర్పడిన ఈ వ్యవహారాన్ని ఉభయ వరాలవారు సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకొవడం అవసరం. కాని, అట్టి స్థితి తప్పి అటు ప్రభుత్వం, ఇటు ఉద్యోగుల వ్యవహరిస్తున్నారు. ఈ స్థితి ఉభయులకు మంచిది కాదు. సంప్రతింపుల ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవలసినదిగా ఉభయులకు విజ్ఞప్తి చేస్తున్నాను."

చీరాల ప్రముఖుని విజ్ఞప్తి

చీరాల, ఏప్రిల్ 19 — పౌరసరఫరాల కౌన్సిలర్ వైస్-చైర్మన్ శ్రీ చె. సత్యనారాయణ ఈ కింది విధంగా తెలియ జేశారు:

"మునిసిపల్ పబ్లిక్ హెల్త్ వర్కర్లు నూటికి నూరుమంది సమ్మెలో చేరడంతో పట్టణం ప్రజలు చాల కష్టనష్టాలకు గురికావలసి వస్తున్నది. వీధులలో చెత్త కుప్పలు కుప్పలుగా ఉండిపోయింది. భారీవర్షాలవలన వీధులన్నీ మురుగుమయమైపోయాయి. పారిశుద్ధ్యం పూర్తిగా చెడిపోయి పట్టణం దుర్గంధమయిపోయినది. సమ్మె ఇదేవిధంగా కొనసాగితే ప్రజలలో అనారోగ్యం ప్రబలి విపరీతమైన పరిణామాలకు దారితీసే అవకాశం వున్నది.

ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు మంజూరైన కొత్త వేతనపు స్కేళ్ళు, వెయ్యి జీతం, సెలవ రూల్సు, పెన్షన్ రూల్సుస్థానిక స్వపరిపాలనా సంస్థలు, మునిసిపాలిటీలలో పనిచేస్తున్న ఉద్యోగులకు వర్తింప చేయకపోవడం లోపభూయిష్టమైన విషయం ప్రభుత్వోద్యోగులకు, ఇతర ఉద్యోగులకు కేంద్ర ఉద్యోగులలోవాటు రాత్కాలిక సహాయాన్ని మంజూరు చేయవలసినదిగా కోరుతున్న ఉద్యోగులకోర్కె న్యాయ సమ్మతమైనది.

నిత్యజీవితావసర వస్తువుల ధరలు రోజు రోజుకు పెరిగిపోతున్న ఈ రోజులలో తాత్కాలిక సహాయం ప్రభుత్వోద్యోగులకు, తదితర ఉద్యోగులకు మంజూరు చేయడంలో ప్రభుత్వం వెనుకంజ వేయరాదు.

ఉద్యోగుల న్యాయమైన కనీస పు కోర్కెలను ప్రభుత్వం వెంటనే గుర్తించాలి. జాప్యం వలన ప్రభుత్వం, ప్రజలు తీరని నష్టాలకు గురికావలసి వస్తుంది. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వెంటనే జోక్యం చేసికొని సమ్మెను నివారించి చేసి ఉద్యోగులు, ప్రజల మన్నలను పొందగలరని ఆశిస్తున్నాను."

మార్కాపురం డివిజన్

మార్కాపురం, ఏప్రిల్ 19— ఒంగోలు జిల్లా మార్కాపురం డివిజన్‌లోని మార్కాపురం, ఎర్రగొండపాలెం, దేవీస్థవారి పేట, గిద్దలూరు తాలూకాలలోని ఎస్.జి.ఓ.లు ఎడమినహాయించుట లేకుండా జె.సి.ఇ, పిలుపునందుకొని అందరు సమ్మెలో పాల్గొంటున్నారు.

సమ్మె ప్రశాంతంగా జరుగుతున్నది. ఆర్డినెన్సు వున్నప్పటికి హాస్పిటల్స్ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది సమ్మెలో పాల్గొంటున్నారు.

మార్కాపురం పట్టణంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్, వైస్-చైర్మన్, తదితర ప్రముఖ నూతనల చేరకు బ్రహ్మోత్సవాలు పూర్తయేవరకు పట్టణ పారిశుద్ధ్యానికై ప్రభుత్వోద్యోగుల కార్యాచరణ సమితివారు, వారి పంచాయితీల్ల ద్వారా తగు ఏర్పాట్లు కావించారు.

డివిజన్ మొత్తంలో కేవలం మార్కాపురం సబ్-డివిజన్‌లోని ఒక్క యు. డి. సి. మాత్రం సమ్మెలో పాల్గొనడంలేదు.

కాకినాడ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, ఏప్రిల్ 19— ఇక్కడ సమ్మె ప్రశాంతంగా కొనసాగుతున్నది. ప్రభుత్వకార్యాలయాలన్నీ నిర్మానుష్యంగా వున్నాయి. ఇక్కడ సమ్మె పరిస్థితి రోజు రోజుకు పుంజుకుంటుంది జరుగుతుపడుతున్నది.

అయితే, పట్టణంలో పారిశుద్ధ్యం పరిస్థితి దిగజారిపోతుండడంలో పౌరులు ఆందోళన చెందుతున్నారు.

విజయనగరంలో ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, ఏప్రిల్ 19— స్థానిక పురపాలక సంఘం చెయిర్మన్, కమిషనరు, హెల్త్ ఆఫీసరు మొన్న సమావేశమై పారిశుద్ధ్యం ఏర్పాట్లకోసం రోటరీక్లబ్బు, లయన్సు క్లబ్బు, జూనియర్ ఛాంబరు అధ్యక్షులతో, హోంగార్డు కమాండెంటులో సంప్రతింపులు జరిపి సంఘాన్ని ఏర్పాటుచేశారు.

ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 19— రాష్ట్ర కాలనీ గెజిటెడ్ ఉద్యోగులు, వివిధ శాఖల ఉద్యోగులు, పంచాయితీ రాడ్ ఉద్యోగులు, నాలుగవ తరగతి కంటిజెంటు ఉద్యోగులు నూటికి 98 మంది సమ్మెలో పాల్గొని ప్రశాంతంగా కొనసాగిస్తున్నట్లు కార్యాచరణసమితి కన్వీనరు శ్రీ కె. రేవతిగిరిరావు తెలియచేశారు.

తెనాలి

తెనాలి, ఏప్రిల్ 19— తెనాలి, అమృతలూరు, ఈపురు సమితి ప్రాంతాలలోని ఎస్. జి. ఓ.లు గత ఏడురోజులుగా సమ్మె చేస్తున్నారు. ఎస్. జి.ఓ.ల సమ్మె ఫలితంగా తెనాలి పట్టణంలోని పారిశుద్ధ్య పరిస్థితి అధ్వాన్నంగా తయారైనది.

పరిస్థితిని వెంటనే మెరుగుపర్చకపోతే అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ముంచుకొని వస్తున్నది. పట్టణంలోని వీధులు చెత్త కుప్పలతో నిండివున్నవి. ప్రతి ప్రాంతంలోను దుర్వాసన వేస్తున్నది.

పట్టణంలోని అనారోగ్య వాతావరణాన్ని తొలగించడానికి సత్వర చర్యలు తీసుకుంటున్నట్టు మునిసిపల్ కార్యదర్శి తెలిపారు.

కడప

కడప, ఏప్రిల్ 19 — ఈనెల 12 వ తేదీనుంచి ఇక్కడ కొనసాగుతున్న ఎస్. జి. ఓ. ల సమ్మెలో స్థానిక మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బంది కూడ పాల్గొనడంతో పట్టణ ఆరోగ్య పరిస్థితి దెబ్బతింటున్నది. కాని మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బంది పట్టణ పరిస్థితి గమనించి నిన్న సమ్మెను విరమించి పనికి హాజరైతమ విధులను నిర్వహించారు. మరల నేడు సమ్మెలో పాల్గొన్నారు.

ఒక రోజున సమ్మె విరమించి ప్రజలకు తోడ్పడవలసిందని జిల్లా కలెక్టరు, పట్టణ మునిసిపల్ చైర్మెన్, ప్రభుత్వోద్యోగుల జాయింట్ కౌన్సిల్ కన్వీనర్ చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని పట్టణ మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బంది నిన్న సమ్మెను బేషరతుగా విరమించి డ్యూటీకి హాజరైనారు.

గుంటూరుకు మరొక కాలేజి

వచ్చే జూనునుంచి ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఏప్రిల్ 19 — ఇక్కడ శ్రీ తెల్లాకుల లింగయ్య కాలేజీ వచ్చే జూన్ నుంచి ప్రారంభించడానికి ప్రభుత్వంఅనుమతి ఇచ్చినది.

"వాసవి విద్యానిధి" యాజమాన్యాన ఈ కళాశాలను నిర్వహిస్తారు.

ప్రముఖ పారిశ్రామికవేత్త, పార్లమెంటు సభ్యులు శ్రీ మట్టి నుజర్శనం ఈ కాలేజి కమిటి ప్రెసిడెంటు, డాక్టరు జి. వి. కృష్ణారావు కార్యదర్శి.

ఈ కాలేజీని గుంటూరు జూట్‌మిల్ ప్రాంతంలో కొబెల్ పేటలో స్థాపిస్తున్నారు.

శ్రీ తెల్లాకుల లింగయ్య దీనికి లక్ష రూపాయలను విరాళం ఇచ్చారు.

నాలుగు లక్షలు ఖర్చు చేసే విశాలమైన భవనం, కొన్ని గదులు ఇన్నాయి. ఇవి కాక మరి మూడు లక్షలను వసూలు చేశారు. ఇంకా చేస్తున్నారు.

కళాశాల నిర్మాణాన్ని, అన్ని వసతులను జూన్ నాటికే పూర్తి చేయవలెనని కార్యకర్తలు ఎనలను చురుకుగా కొనసాగిస్తున్నారు. పలువురు పుర ప్రముఖులు ఇందుకు చేదోడువాదోడుగా నిలవారు.

కలూరు సమితిలో మూడు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం

రాష్ట్ర హోం మంత్రిచే ప్రారంభోత్సవం

ఖమ్మం, ఏప్రిల్ 19— కల్లూరు పంచాయతీ సమితిలోని కాకర్లపల్లి, జుజ్రాజపల్లి బుగ్గపాడు గ్రామాలకు 2.56 లక్షల రూపాయల ఖర్చుతో కల్పించిన విద్యుచ్ఛక్తి సౌకర్యానికి రాష్ట్ర హోం మంత్రి శ్రీ జె. చెంగల్రాయ ఈ నెల 15 వ తేదీ సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.

తర్వాత అయన కల్లూరు పంచాయతీ సమితిలోని బయ్యన్నగూడెం, చేబులపల్లి తాళ్లపెంట, చెరుకుపల్లి, జగన్నాథపురం, బైతుపల్లి, గంగవరం గ్రామాలకు చెందిన పేదిగిరిజనులకు 20 జతల ఎద్దులను, ఆరు ఆయిల్ ఇంజన్లను పంపిణీ చేశారు.

గిరిజన సంక్షేమం పథకం కింద ఈ గ్రామాలలోని గిరిజనులకు ఎన్ని జతలను, ఆయిల్ ఇంజన్లను పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులలో ఖమ్మం జిల్లా పరిషత్తు మాజీ అధ్యక్షుడు శ్రీ జె. కొండలరావు, పార్లమెంటు సభ్యుడు శ్రీ కోటపున్నయ్య, కల్లూరు సమితి అధ్యక్షుడు శ్రీ జె. రంగారెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు శ్రీ బన్సీలాల్ ప్రభృతులు కలరు.

షాద్‌నగర్‌లో వర్తకుల సంఘం కార్యవర్గం ఎన్నిక

షాద్‌నగర్, ఏప్రిల్ 19— ఇటీవల మహబూబ్‌నగరం జిల్లా షాద్‌నగర్‌లోని వైశ్య, సీడ్సు మర్చెంట్సు అసోసియేషన్ వారు సర్వసభ్య సమావేశాన్ని జరిపి ఈ కింది నూతన కార్యనిర్వాహకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు:

శ్రీ హరికిషన్‌లోయా - ప్రెసిడెంటు, శ్రీ వేముల చాలయ్య - వైస్ ప్రెసిడెంటు, శ్రీ అనుం మాణయ్య-కార్యదర్శి, శ్రీ ఎం. చంద్రప్ప-జాయింటు సెక్రటరీ, శ్రీ దుర్కుట్ల కృష్ణయ్యగుప్త - కోశాధికారి.

శ్రీయుతులు కిరకొంత కృష్ణయ్య, ఆగిరి పాండురంగయ్య గుప్త, టి. టి. వీరేశం, ఉప్పల వెంటయ్యగుప్త, హనుమాన్‌దాస్, గోపీ కిషన్, వి. పి. సంగప్ప, కొత్తె నారాయణగుప్త, కజం కృష్ణమూర్తి, గోలేపు చంద్రమౌళి కార్యవర్గం సభ్యులు.

కర్రెంపూడిలో పన్నుల వసూళ్లు

కర్రెంపూడి, ఏప్రిల్ 19 — గుంటూరు జిల్లా పొన్నూరు పంచాయతీ సమితికి చెందిన కర్రెంపూడి పంచాయతీలో 1970-71 గత నెల 31వ తేదీనాటికి పాతబకాయిలతో సహా నూటికి నూరుపాళ్ళు పన్నులను వసూలు చేశారు.

పంచాయతీ విస్తరణాధికారి శ్రీ కె

లఘుపరిశ్రమల అభివృద్ధి పథకాలు

పేదరికం, నిరుద్యోగం నిర్మూలనకు అవసరమని రాష్ట్రపతి సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— విస్తృత ప్రాతిపదికపై ఉపాధి కల్పనకు ఆఫ్రో-ఆసియన్ దేశాలలో లఘుపరిశ్రమల అభివృద్ధికి బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు సూచించారు.

లఘు పరిశ్రమల అభివృద్ధిని గురించి పరిశీలించేందుకు ఏర్పాటు చేసిన ఆఫ్రో-ఆసియన్ మహాసభకు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రారంభోత్సవం చేస్తూ,వనరులను సమీకరించడం ద్వారా ఉద్యోగావకాశాలనుకలుగజేయాలని అన్నారు. ఆ రూపంలో అంగబలాన్ని సద్వినియోగపరచు కొనాలని అన్నారు.

చిన్నపట్టణాలలోను, గ్రామీణ ప్రాంతంలోను లఘుపరిశ్రమలను పెద్దఎత్తున అభివృద్ధిపరచడం ద్వారా పేదరికం, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడం సాధ్యపడగలదని తాను అభిప్రాయపడుతున్నానని శ్రీ గిరి అన్నారు.

25 ఆఫ్రో-ఆసియన్ దేశాలనుంచి ప్రతినిధులు ఈ మహాసభకు హాజరయ్యారు.

లఘు పరిశ్రమలు సమర్థవంతంగా ఉత్పత్తిని కొనసాగించడాలనని భావించడం పొరపాటు కాగలదని రాష్ట్రపతి శ్రీ గిరి అన్నారు.

ఆధునిక పద్ధతుల ద్వారా లఘు పరిశ్రమలు కూడా పెద్ద పరిశ్రమలతో సమానంగా ఉత్పత్తిని కొనసాగిస్తున్నాయని ఆయన అన్నారు.

భారీ పరిశ్రమలు, లఘు పరిశ్రమలమధ్య సమన్వయంపైనే లఘు పరిశ్రమల అభివృద్ధి ఆధారపడి వుందని రాష్ట్రపతి అన్నారు.

లఘు పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వ దశలో ప్రభుత్వ సహాయం అవసరమని, అయితే తరువాత దశలో లఘుపరిశ్రమల సంఘం తగు సహాయ కార్యక్రమాలను, చేపట్టాలని రాష్ట్రపతి అన్నారు.

జైలు నుంచి విడుదల చేయాలని అంగామి విజ్ఞప్తి

కోహిమా, ఏప్రిల్ 19 — ఏ పరతుతో అయినాసరే తనను జైలు నుంచి విడుదల చేయాలని అజ్ఞాత నాగా నాయకుడు "జనరల్" మో అంగామి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తనను విడుదల చేస్తే, నాగా సమస్య పరిష్కారానికి నిర్మాణాత్మక సూత్రాన్ని సూచించగలనని నాగాంగ్ సెంట్రల్ జైలు నుంచి స్థానిక నాయకులకి పంపిన టెలిగ్రామ్‌లో అంగామి విశదపరచినట్టు తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాల్ మిశ్రమ ప్రభుత్వం

ఎంతోకాలం మనజాలదని శ్రీ జ్యోతిబసు వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— పశ్చిమ బెంగాల్‌లో మిశ్రమ ప్రభుత్వం ఎంతోకాలం మనజాలదని మార్క్సిస్టు నాయకుడు శ్రీ జ్యోతిబసు అన్నారు.

ఢిల్లీలో తమ పార్టీ శాఖ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ఇదివరకు సభ్యులు స్వల్ప మెజారిటీ మాత్రమేవున్న మార్క్సిస్టు వ్యతిరేక ప్రభుత్వం సరైన సిద్ధాంతాలు లేని కారణంగా త్వరలోనే పతనమవుతుందని ఆయన పేర్కొన్నారు.

అసెంబ్లీ, సమావేశం ప్రారంభమైన రోజున తమపార్టీ నుదీర్ఘ బెంగాల్ బంద్ ప్రారంభించగలదన్న వార్తను ఆయన ఖండించారు.

భీమవరంలో వర్గం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, ఏప్రిల్ 19— ప్రస్తుతం ఈ తాలూకాలో ముమ్మరంగా జరుగుతున్న దాన్యాపంటల మహాసూళ్ళకు కడచిన రెండు రోజులుగా సుమారు మూడుదుక్కుల వర్షం కురవడంతో నష్టం వాటిల్లినది.

కొల్లేరు ప్రాంతం మొత్తం, తక్కిన ప్రదేశాలలో చాలచోట్ల పంట నష్టమైనది.

ఇటుక, పెంకు వ్యాపారస్తులకు కూడ అపారమైన నష్టం సంభవించినది.

సమష్టి కార్యక్రమం రూపొందించే నిమిత్తం

రెండు కమ్యూనిస్టు పార్టీల ట్రేడ్ యూనియన్ నాయకుల సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— ఉత్పత్తి శక్తికి వేతనాలకు సంబంధం ఏర్పరచడానికి ప్రభుత్వం ప్రకటించిన సంకల్పానికి వ్యతిరేకంగా సమష్టి కార్యక్రమం రూపొందించే నిమిత్తం రెండు కమ్యూనిస్టుపార్టీల ట్రేడ్ యూనియన్ నాయకులు మే ఎనిమిది, తొమ్మిది తేదీలలో ఇక్కడ సమావేశమవుతారు.

తమ పార్టీ ఎల్లప్పుడు సమైక్యతకు ప్రయత్నిస్తుందని శ్రీ జ్యోతిబసు చెప్పారు.

న్యూఢిల్లీలో ఆసియా కొబ్బరికాయల ఉత్పత్తిదార్ల మహాసభకు ప్రారంభోత్సవం చేస్తున్న విదేశ వాణిజ్య మంత్రి శ్రీ ఎల్ ఎన్. మిశ్రా

రికార్డులను సృష్టిస్తున్న సునీల్ గవాస్కర్

వెస్టిండీస్ మ్యాచెస్‌లో వేయి పరుగులు

అయిదవ టెస్ట్‌లో అయిదవరోజు ఆఖరుకు భారత జట్టుచే నాల్గు వికెట్లకు 324 పరుగులు

పోర్టుఆఫ్ స్పెయిన్, ఏప్రిల్ 19— అయిదవ క్రికెట్ టెస్ట్‌లో భారతజట్టుకు ఓటమిని తప్పించడానికి నిన్న ధైర్యసాహసాలతో రోజంతా ఆడి 180 పరుగులు చేసి పెవిలియన్‌కు తిరిగి వస్తున్న 21 ఏళ్ళ సునీల్ గవాస్కర్‌కు వేలాది క్రికెట్ అభిమానులు మిన్నుముట్టే కరతాళ ధ్వనులతో అపూర్వరీతిలో అభినందనలు తెలిపారు.

ఈ అపూర్వ గౌరవానికి గవాస్కర్ అర్హుడు కాకపోతే, ఇక దానికి అర్హుడైన క్రికెటర్ లేడు అని పి.టి.ఐ. ప్రత్యేక విలేకరి కుస్టేకర్ వ్రాస్తున్నారు.

శనివారం మధ్యాహ్నం భారత జట్టు ఇన్నింగ్స్ ప్రారంభించి 445 నిమిషాలపాటు అజేయంగా నిలిచి 180 పరుగులతో బ్యాటింగ్ కొనసాగిస్తున్న సునీల్ గవాస్కర్ యువ బాహువులు తమ జట్టు భారాన్ని పూర్తిగా మోసినవి. జట్టులోని మిగిలిన అతిరథ, మహారథులు గవాస్కర్‌కు నీడలుగా మాత్రమే మిగిలారు.

నిన్న ఆట ఆఖరుకు భారత జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్ల నష్టానికి 324 పరుగులు చేశారు. అంటే ఇంకా రెండవ ఇన్నింగ్స్ వికెట్లు ఆరు చేతిలో వుండగా వెస్టిండీస్‌పై 158 పరుగుల ఆధిక్యతలో వున్నారు. ఇంకా ఆటకు ఒకరోజు వ్యవధి మాత్రమే వున్నది.

వాడేకర్, విశ్వనాథ్, సర్దేశాయి, జైసింహా నిన్న రోజు అంతా ఓర్పుతో ఆడి వెస్టిండీస్ జట్టు విజయావకాశాలను వమ్ము చేశారు. అయితే నిన్న కూడా మొత్తం రోజంతా గవాస్కర్ క్రీజ్ వద్ద మకుటంలేని మహారాజువలె వెలిగారు.

సోబర్స్ తన జట్టులోని బౌలర్స్ అందరిని వినియోగించారు. మొత్తం ఎనిమిది మంది బౌల్ చేశారు. అయితే అన్నిరకాల బౌలింగ్‌లకుగవాస్కర్ తగు విధంగా సమాధానం చెప్పారు. గణనీయ నైపుణ్యంతోను, ఏకాగ్రతతోను ఆడి ఏడున్నర గంటల ఆటలో 20 బౌండరీలు చేశారు.

నిన్న రోజంతా కష్టపడితే వెస్టిండీస్ బౌలర్స్‌కు లభించినవి మూడు వికెట్లు. భారత బ్యాట్స్‌మెన్ అంతకు ముందు స్థాయికు 230 పరుగులు అదనంగా కలిపారు.

అత్యంత విలువైన 54 పరుగులు చేసిన తరువాత వాడేకర్ అవుటయాడు. గవాస్కర్, ఇతడుకలసి రెండవ వికెట్టుకు 148 పరుగులు చేశారు. వారిగా బౌలింగ్‌లో షెఫర్ క్యాచ్ చేయగా భారత కెప్టెన్ అవుటయాడు.

లంచ్ తరువాత రెండవ ఓవర్‌లో సర్దేశాయి నిష్క్రమించారు. ఇతనిని 21 పరుగులకు ఫాస్టర్ బౌల్ చేశాడు. టీ విరామం తరువాత విశ్వనాథ్ సోబర్స్ బౌలింగ్‌లో 38 పరుగులకు అవుటయాడు.

పరుగా మూడు వికెట్లు ఎతనమైనప్పటికి గవాస్కర్ విశ్వలంగా బ్యాట్ చేస్తున్నారు.

అయితే టీ విరామ సమయం తరువాత గవాస్కర్ కూడా అలసిపోయినట్టు కనిపించాడు. మొదటి 240 నిమిషాలలో 102 పరుగులు చేసిన గవాస్కర్ ఆట అధమ దశలో 90 నిమిషాలలో 21 పరుగులు మాత్రమే చేయగలిగారు.

అయితే ఈ దశలో భారతజట్టు ఇన్నింగ్స్‌ను ఆఖరిరోజు వరకు కొనసాగించడమే ప్రధాన లక్ష్యం కనుక జైసింహా, గవాస్కర్ ఈ లక్ష్యాన్ని బాగానే నిర్వహించారు.

గవాస్కర్‌కు ఈ టెస్ట్ అతని క్రికెట్ చరిత్రలో శిఖరాయమానమైన దశ. తన మొదటిటెస్ట్ సిరీస్‌లోనే ఇతడు అద్భుతమైన నైపుణ్యం ప్రదర్శించి రికార్డులు బద్దలు కొట్టాడు.

అతని రికార్డు బుక్ అతని బ్రహ్మాండమైన విజయాలు నిక్షిప్తమైనాయి. పర్యటనలో అయిదు సెంచరీలు, టెస్ట్‌లలో నాలుగు సెంచరీలు, వరుసగా మూడు ఇన్నింగ్స్‌లో మూడు సెంచరీలు. ఒకే టెస్ట్‌లో రెండు సెంచరీలు.

ఆఖరి టెస్టులో ఇప్పటికే ఇతడు 304 పరుగులు చేశాడు. ఇంకా అజేయంగా వున్నారు.

ఈ పర్యటనలో ఇతడు ఇంత వరకు చేసిన మొత్తం పరుగులు 1130. టెస్ట్ మ్యాచిలలో చేసిన మొత్తం పరుగులు 734. ఇది ఇండియాకు సంబంధించినంతవరకు రికార్డ్.

భారత, వెస్టిండీస్ జట్ల మధ్య ఒకే సిరీస్‌లో అందరి కంటె ఎక్కువ పరుగులుచేసి "ఎవర్టన్ వీక్స్" చేసిన రికార్డు అధిగమించాలంటే గవాస్కర్ ఇంకా 46 పరుగులు చేయవలసి వున్నది.

ఇవాళ జరిగే ఆఖరురోజు ఆటలో ఇతడు 52 పరుగులు చేయగలిగితే భారత దేశంలో వినూమన్‌కడ్ 231 పరుగులు చేసి స్థాపించిన వ్యక్తిగత రికార్డును కూడా అధిగమిస్తాడు. నిన్న ఇతడు డ్యాట్ చేసిన పద్ధతిచూస్తే తనకి తగిన జోడా లభిస్తే ఈ విజయాలన్నింటిని అతి సులభంగా సాధించగలడనడంలో సందేహంలేదు.

స్కోరు బోర్డు 120

భారత జట్టు మొదటి ఇన్నింగ్స్ 360

వెస్టిండీస్ మొదటి ఇన్నింగ్స్ 526

భారతజట్టు రెండవ ఇన్నింగ్స్ అబిద్ అలీ. ఎల్ బి, డబ్ల్యు. సోబర్స్ 3, గవాస్కర్ (బ్యాటింగ్) 180, వాడేకర్ సి. షెఫర్డ్, బి. నోరిగా 54, సర్దేశాయి సి. బి. ఫాస్టర్ 21, విశ్వనాథ్ బి. సోబర్స్ 38, జైసింహ (బ్యాటింగ్) 12, ఎక్స్‌ట్రాస్ 16, మొత్తం నాలుగు వికెట్లకు 324

వికెట్ల పతనం: 1/11, 2/159, 3/194, 4/293.

బౌలింగ్ వివరాలు: సోబర్స్ 29—8—63—2. నోరిగా 32—4 83—1, ఫాస్టర్ 11—3—10—1.

"విదేశీ బ్యాంకులను జాతీయం చేయాలి"

అఖిల భారత బ్యాంకి ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— బ్యాంకుల జాతీయీకరణను సంపూర్ణం, సమగ్రం చేయడానికి వీలుగా విదేశీ బ్యాంకులను, మిగిలిన భారతీయ బ్యాంకులను జాతీయం చేయాలని అఖిలభారత బ్యాంకి ఉద్యోగుల సంఘం అభ్యర్థించింది.

బ్యాంకుల జాతీయకరణను విజయవంతం చేయాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేస్తూ, జాతీయ బ్యాంకులలో ప్రస్తుతంవున్న పరపతి విధానంపట్ల ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రభాకర్ అందోళన వెలిబుచ్చారు.

సంఘం సమావేశంలో మూడవ రోజున నిన్న ఒక నివేదికను చదువుతూ మొత్తం పరపతి విధానాన్ని, గుత్తాధిపత్యాన్ని నిరోధించటానికి అనుగుణంగా మార్చాలని ఆయన అన్నారు.

కొత్త కాంగ్రెస్‌లో చేరాలని పంజాబ్ రిపబ్లికన్ పార్టీ నాయకుని నిర్ణయం

జలంధర్, ఏప్రిల్ 19— 250 మంది రిపబ్లికన్ పార్టీ కార్యకర్తలతో కలసి కొత్త కాంగ్రెసు పార్టీలో చేరాలని నిర్ణయించినట్టు పంజాబు చూడీ మంత్రి శ్రీ పియారా రామ్ ధనావాసి రిపబ్లికన్ పార్టీ (గయక్వాడ్ వర్గం) సదస్సులో చెప్పారు.

(బ్యాటింగ్) 12, ఎక్స్‌ట్రాస్ 16, మొత్తం నాలుగు వికెట్లకు 324

వికెట్ల పతనం: 1/11, 2/159, 3/194, 4/293.

బౌలింగ్ వివరాలు: సోబర్స్ 29—8—63—2. నోరిగా 32—4 83—1, ఫాస్టర్ 11—3—10—1.

అగ్రశ్రేణి బ్యాట్స్‌మెన్ జాబితాలో గవాస్కర్

21 ఏళ్ళ బొంబాయి యూనివర్సిటీ విద్యార్థి వెస్టు ఇండీస్ క్రికెట్ సీజన్‌లో వేయి పరుగులుచేసి అగ్రశ్రేణి బ్యాట్స్‌మెన్ పాటౌడీ హెచ్‌ఆర్ఎస్, ఎవర్టన్ వీక్స్, కైఫ్‌వాల్కాట్‌ల స్థాయిని అందుకున్నాడు.

మొట్టమొదటి సారిగా భారత జట్టులో ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా వెస్టు సిరీస్‌లో పాల్గొంటున్న గవాస్కర్ పర్యటనలో ఇప్పటికి మొత్తం 1130 పరుగులు చేశారు.

గవాస్కర్ ఒక టెస్టులో రెండు ఇన్నింగ్స్‌లను సెంచరీలు చేసిన రెండవ భారతీయ బ్యాట్స్‌మన్ అయాడు. మొదట ఈ విజయాన్ని సాధించిన క్రీడాకారుడు విజయ్‌హజారే. ఇతడు 1947 లో అస్ట్రేలియాలో ఆడుతూ ఒక టెస్టులో రెండు ఇన్నింగ్స్‌లలోను సెంచరీలు చేశారు.

రాయ్‌పూర్‌లో పడగళ్ళ వాన

రాయ్‌పూర్, ఏప్రిల్ 19— రాయ్‌పూర్ పట్టణంలోను, పరిసర ప్రాంతాలలోను ఒక్క విపరీతమైన గాలులతో పడగళ్ళవాన కురిసింది.

పట్టణంలో జరుగుతున్న రెండు ఎగ్జిబిషన్లపై తీవ్ర నష్టం సంభవించింది. ఒక అరగంటపాటు విద్యుచ్ఛక్తి సరఫరాకు అంతరాయం కలిగింది. టెలిఫోన్ సంబంధాలు విచ్ఛిన్నమైనవి.

కేరళ అసెంబ్లీలో ఏప్రిల్ 19 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ ఒక ప్రశ్నకు సమాధాన మిస్తూ, మాజీ మార్క్సిస్టు మంత్రులపై అవినీతి ఆరోపణల గురించి విచారణ జరిపిన కమిషన్ నివేదికను చర్చకు ప్రతిపాదించే ఉద్దేశం లేదని తెలియజేశారు.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, ఏప్రిల్ 19—

వెండి 1 కిలోగ్రామ్	580-00
10 గ్రాములు	5-85

కొబ్బరి కాయలు (1000)

విజయవాడలో	420-00
పాలకొల్లులో	400-00
అమలాపురంలో (చిన్నవి)	380-00
(పెద్దవి)	400-00

మద్రాసు మార్కెట్టు

(ఓపెనింగ్)

మద్రాసు, ఏప్రిల్ 19—

వేరుశనగపప్పు (కోరమాండల్)	—
వేరుశనగనూనె	147-00
వేరుశనగనూనె	405-00
వేరుశనగపిండి	37-00
ఆముదం నూనె	340-00

హైదరాబాద్ ధరవరలు

(ధరలు 100 కె. జి. లకు)

హైదరాబాద్, ఏప్రిల్ —19 శ్రీ కె. జయప్రకాష్ రావు అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ కింది విధంగా వున్నాయి. ఫోన్: నెం. 43989.

తెల్లజొన్నలు	95-00	105-00
పసుపుజొన్నలు	76-00	78-00
పచ్చజొన్నలు	72-00	74-00
పసుపు	120-00	155-00
కందులు	100-00	107-00
చిన్న కందులు	—	—
ఎర్ర కందులు (చిన్నవి)	90-00	95-00
పెసలు	115-00	120-00
మినుములు	140-00	145-00
శనగలు	85-00	90-00
ఉలవలు	65-00	66-00
బెల్లం	100-00	115-00
నల్లబెల్లం	55-00	56-00
పల్లీదులు	46-00	53-00
మొక్కజొన్నలు	54-00	55-00
మిరపకాయలు	350-00	470-00
చింతపండు	70-00	140-00
ఎర్రగడ్డలు	90-00	150-00
ఉల్లిగడ్డలు	10-00	16-00
గోధుమలు	90-00	100-00
ఎర్రగోధుమలు	—	—
కుసుమలు	105-00	112-00
నువ్వులు	250-00	270-00
ఇలాతిపలుకులు (పెద్దవి)	225-00	226-00
ఆముదాలు	139-00	140-00
పెద్ద కందిపప్పు	150-00	152-00
చిన్న కందిపప్పు	136-00	138-00
పెసరపప్పు	105-00	106-00
మినపప్పు	200-00	202-00
శనగపప్పు	162-00	166-00
సీశనగపప్పు	124-00	125-00
ధనియాలు	210-00	250-00
ఇలాతికాయ	100-00	150-00

ఆకాశవాణి

బుధవారం ఏప్రిల్ - 21

విజయవాడ

ఉ॥ 7-15 మహమ్మద్ ఖాసిం సాహెబ్: క్లారినెట్ మ॥ 12-00 రామనారాయణ్: సారంగి 12-30 నిరుద్యోగం: ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ పాత్ర - పరివర్తనం సా॥ 5-30 ఎం. సుబ్బులక్ష్మి 6-15 లలిత సంగీతం రా॥ 7-45 సుభాషిస్సులు -నాటిక, రచన: బి. హెచ్. తాతిరెడ్డి 8-15 ఆధునిక వైద్యం: హోమియో పాత్ర - ప్రసంగం: డాక్టర్ పి. కృష్ణచౌదరి 9-45 లలిత సంగీతం.

హైదరాబాద్ - ఎ

ఉ॥ 7-30 గోవిందరావు రాజూర్‌కర్, 8-30 మంచాల సావిత్రీ దేవి, 12-05 చిత్ర సీమ, మ॥ 1-00 ఇది ఒక కథే-అతిథి సత్యారం ప్రసంగం: మామిడిపూడి సీత, సా॥ 6-30 భూసార పరీక్షలు-అవశ్యకత ప్రసంగం, పంటల మార్పిడి విధానం - లాభాలు ప్రసంగం, 7-15 అరోజుల్లో సంగీత చెప్పమంటారా-పరివర్తనాలతో కూర్చిన రూపకం 7-45 నాటిక (విజయవాడ నుంచి రిలే), రా॥ 8-15 జానపద గేయాలు, 9-45 నడుస్తున్న చరిత్ర.

హైదరాబాద్ - బి

ఉ॥ 6-48 యూనస్‌హుస్సేన్‌ఖాన్, 7-15 యువవాణి, మ॥ 2-20 ఎం. ఎ. సత్తార్, 2-30 ఉస్తాద్ నిస్సార్ హుస్సేన్ ఖాన్, సా॥ 5-30 యువవాణి, 9-00' ఫిల్మిగానే.

మద్రాస్-ఎ

ఉ॥ 6-45 సంగీతామృతం: ఎస్. ఎ. వసంతకోకిలం 7-30 సి. సరోజ, సి. లలిత 8-45 చిత్రగానం, మ॥ 12-00 టి. జి. శంకరఅయ్యర్: వయొలిన్, 12-35 ఎ.పద్మనాభన్ 2-30 జి. పి. కమల: గాత్రం, సా॥ 6-45 చిత్రగానం, 9-30 నాటక సప్తాహం.

మద్రాస్-బి

ఉ॥ 7-15 రాధా మాణిక్యం, సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం. 6-30 జ్యోతి-నాటిక, రచన: కె. ఇనాక్ రా॥ 8-15 రహిముద్దీన్ డాగర్, కుమార్ గంధర్వ. 9-30 పాశ్చాత్య సంగీతం.

ఈశాన్య రైల్వేలో సమ్మె నిషేధిస్తూ ఉత్తరువు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— ఈశాన్య రైల్వేలో సమ్మెను నిషేధిస్తూ ప్రభుత్వం అత్యవసర సర్వీసుల నిర్వహణ చట్టంకింద ఒక ఉత్తర్వు జారీచేసింది.

ప్రాస్టేట్ అలవెన్సు కోరుతూ బలౌని, గర్హారాలలో ఉద్యోగులు మార్చి 25 నుంచి సమ్మె ప్రారంభించడంవల్ల ఈ ఉత్తర్వు చేశారు.

ప్రెస్ అమ్మబడును

మూడు సంవత్సరముల క్రిందట స్థాపించబడి పేరుగన్న ప్రింటింగ్ ప్రెస్-12" × 18" ఇండియన్ క్రెడిట్, 1 HP మోటారు, 26" కటింగ్‌మిషన్, పెర్ఫరేషన్, నంబరింగ్ మిషను షో-కేసులు జాబ్ & బుక్ ఇంగ్లీషు, తెలుగు టైపులు, 300 రీముల D. F. C. మ్యాప్ లితో పేపరు వగైరాలతో అమ్మబడును.

ఆఫర్లు బాక్సు నెం. 1110,

C/o. ఆంధ్రజ్యోతి, విజయవాడ-2 కు పంపండి

ముఖ్యప్రకటన



కొత్త 1971 మోడల్ లెదర్‌ప్రూఫ్ బిటిఫోర్ 4 బాండ్ ట్రాన్సిస్టర్సు కలర్ లైట్‌లో గోల్డెన్ కాబినెట్లో అమర్చబడినవి. ఇవుడు నెలకు రు. 10/-లు వాయిదాపై కొనండి. 5 సంవత్సరములు గ్యారంటీ. వర రు. 260/-కు తగ్గించబడినది. కొనదలచినవారు పూర్తి పేరు, సరియైన అడ్రసు ఇంగ్లీషులో తెలపాలి. వస్తువులు పార్సెలుద్వారా పంపబడును.

WIRELESS CORPORATION,(A.J) Gandhinagar, Delhi-31

"ఇంత బాగుంటుందని అనుకోలేదు" అని చూసినవారంతా అంటున్నారు! అగ్రశ్రేణితారలతో హిట్ సాంగ్స్‌తో ఆద్యంతం వినోదభరితమైన చిత్రం బాలకాలాలకి కృష్ణకుమారి నటించిన

ఆనంద నిలయం

దర్శకత్వం B.S.నారాయణ - సంగీతం పెండ్యాల - మెరుపుతీగె లలిత JAYA

సామాన్య భారతస్త్రీకి సాధ్యంకాని అన్నది ఒక ఉదయం కాదు!

అది ఆమెవ్యక్తిగతమైన అవసరం!
ఇందుకు పురుషులసహకారం అవసరం!
ఈకాటిస్త్రీ సమస్యలకు ప్రతిబింబం.

విచిత్రదాంపత్యం

నిర్మాత పి.చిన్నపరెడ్డి, M.Sc.
దర్శకత్వం పి.చంద్రశేఖరరెడ్డి, B.A.

ఇది ఉషాకిరణ్ వారి చిత్రం

నూతనదిశ్చిత్రకళాకారుడు ఖ్యాతి పుణికిన ఎం.పంకజ్ బెనర్జీ నవయుగ

మీరు ఆదాచేసుకున్న సొమ్ము

మీకూ, మీ దేశానికికూడా ఉపకరించడానికి అవకాశం కల్పించండి

యూకోబ్యాంక్ అర్థిక సహాయ కార్యక్రమంద్వారా

మీరు ఆదా చేసుకున్న డబ్బును మాడిపాజిట్ అక్కౌంట్‌లో మీరు దాచుకుంటే, ఆ డబ్బుమీద మీకు వడ్డీ లభించడమేగాక మేము రూపొందించిన వివిధ ఆర్థిక సహాయ కార్యక్రమాల ద్వారా దేశంలో వ్యవసాయం, చిన్న పరిశ్రమలు, ఎగుమతులు అభివృద్ధిగాంచడానికి కూడా ఉపకరించగలరు.

యూకో బ్యాంక్ అందదండలతో మీరు ఆదాచేసుకొన్న సొమ్ము దేశం సమృద్ధిని సాధించటానికి అవకాశం కల్పించండి.

యూనైటెడ్ కమర్షియల్ బ్యాంక్

(హెడ్ ఆఫీసు: కలకత్తా)

యూకో బ్యాంక్ సంఘ శ్రేయస్సుకు మార్గదర్శి

UCO-3/71



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-2, Editor : Narla Venkateswara Rao.